# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

9.9.2025 మంగళవారం Monday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 87 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక



## ఎన్‌డీఏ అభ్యర్థిగా రాధాకృష్ణన్.. ఇండి అభ్యర్థిగా సుదర్శన్

- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు.. వెంటనే ఫలితం ప్రకటన

04

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పాలక ఎన్‌డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఓట్లు లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. తెలంగాణకు చెందిన బిఆర్ఎస్, ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది.

## తొలి ఓటు వేయనున్న మోడీ

- ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం



04



## జస్టిస్ సుదర్శన్‌కే ఓవైసీ మద్దతు

04



## ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కేసీఆర్

- రాష్ట్రాన్ని నాశనం చేసిన బీఆర్ఎస్
- మేడిగడ్డ కుంగిందని చెబితే ఎదురుదాడి
- భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 8 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్

మిగతా 2 లో

## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

2 లో

# మూసీని క్లీన్ చేస్తాం

## గోదావరితో హైదరాబాద్ నీటి గోస తీరుస్తాం

- ఎల్లంపల్లి శ్రీపాద నుంచి నీటిని తరలిస్తాం
- ఇది కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం కానేకాదు
- మూసీ ప్రక్షాళనతో నల్లగొండకు ఊపిరి
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్లను నిర్మిస్తాం
- గోదావరి తాగునీటి సరఫరా పథకం శంకుస్థాపనలో సీఎం రేవంత్

హైదరాబాద్ నగర ప్రజల దాహార్తిని తీర్చడానికే గోదావరి తాగునీటి పథకం తీసుకొచ్చినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరద నియంత్రణ కోసమే ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జంట జలాశయాలను నిర్మించారని అన్నారు.




తాగునీటి సమస్యలు పరిష్కరించడానికే పీజేఆర్ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా.. ఉస్మాన్‌సాగర్ వద్ద చేపట్టిన గోదావరి తాగునీటి సరఫరా పథకం ఫేజ్ 2, 3 ప్రాజెక్టు పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో ఈ పనులు చేపట్టనున్నారు. రెండేళ్లలో గోదావరి ఫేజ్ 2, 3 పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గోదావరి నదీ జలాలను మూసీ నది, ఈసా నదిలో సమ్మేళనం చేసి నగర ప్రజల దాహార్తిని తీర్చుతాం. హైద్రాబాద్ నగరంకు ప్రపంచ దేశాల్లో గొప్ప పేరుంది. 1908లో నగర ప్రమాదాన్ని నివారించడానికి నిజాం సర్కార్ ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ ప్రాజెక్టులను నిర్మించారు. ప్రపంచంలోనే గొప్ప ఇంజినీర్లతో నిజాం సర్కార్ ఈ ప్రాజెక్టులు కట్టింది. దూరదృష్టితో ఆలోచించి ఈ ప్రాజెక్టులు కట్టడంతో నగర దాహం తీరుతోంది. నగరంలో జనాభా పెరుగుతోంది.

మిగతా 2 లో



## తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం

- డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు
- మంత్రి ఉత్తమ్ ఆదేశం

03



## కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

- బీజేపీతో బీఆర్ఎస్ లోపాయకారి మద్దతు
- రైతులు ఆందోళన చెందుతున్నా కేంద్రం రాజకీయం
- మంత్రి పొన్నం ప్రభాకర్

03

## బీజేపీ తెలంగాణ కమిటీ ప్రకటన

02

8మంది ఉపాధ్యక్షులుగా నియామకం

## వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు



బాసర, మేడారం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

02

## లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

04



# పార్టీ నిర్ణయం మేరకే కవిత సస్పెన్షన్




- అందరితో చర్చించిన తరవాతే నిర్ణయం
- కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా?
- మీడియా సమావేశంలో కేటీఆర్

03



02

## 21 నుంచి దసరా సెలవులు

అక్టోబర్ 3వ తే దీ వరకూ పాఠశాలలకు హాలీడేస్

## భారీగా రద్దయిన నోట్లు పట్టివేత



02

# మూసీని క్లీన్ చేస్తాం.. నీటి గోస తీరుస్తాం

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగాల కోసం హైదరాబాద్ వస్తున్నారు. నగర జనాభా కోటిన్నరకు చేరింది. పీజేఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఖాళీ కుండలతో అసెంబ్లీ ముందు ధర్నాలు చేసి.. మంజీరా, కృష్ణా జలాలను హైదరాబాద్ తరలించారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నపుడు శ్రీపాద ఎల్లంపల్లి నీటిని తరలించడానికి శంకుస్థాపన చేస్తే 2014 నుంచి నగరానికి వచ్చాయి' అని సీఎం రేవంత్ తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మూసీ నదిని ప్రక్షాళన చేయాలని ప్రజలు చెప్పారని అన్నారు. సమస్యలు సృష్టించినా సమన్వయంతో ముందుకెళ్తున్నామన్నారు. తాగునీరు అందించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎవరు అడ్డం వచ్చినా ఈ పథకం పూర్తి చేస్తాం. నల్గొండ ప్రజల కోసమే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. ఈ పథకం ద్వారా హైదరాబాద్ తాగునీటి సమస్య పరిష్కారమే కాకుండా, నల్గొండ ఫ్లోరైడ్ సమస్య తీరుతుంది. భారత రాష్ట్ర సమితి వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరిగింది. మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగకూడదో చెప్పాలి. త్వరలో మహారాష్ట్రకు వెళ్లి అక్కడి సీఎంను కలుస్తామని సీఎం అన్నారు. నల్గొండ ప్రజల కోసమే మూసీ నదిని ప్రక్షాళన చేస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సబర్మతి, యమునా, గంగా నది ప్రక్షాళన జరగొచ్చు కానీ.. మూసీ నది ప్రక్షాళన జరగొద్దా? అని సీఎం ప్రశ్నించారు. రూ.7,360 కోట్లతో హ్యామ్ విధానంలో పనులు చేయనున్నారు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నల్లగొండ జిల్లాలో మూసీ నది కాలుష్యానికి మారు పేరుగా మారింది. ఆ నీరు త్రాగి పశువుల ప్రాణాలే కాదు మనుషుల ప్రాణాలు కూడా పోతున్నాయి. మూసీ నది నీటి వల్ల ఆడబిడ్డలకు పురిటి సమస్యలకు కారణం అవుతుంది. నల్లగొండ జిల్లాలో పర్యటించినప్పుడు అక్కడ పరిస్థితి చూసి మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నా. హైదరాబాద్ నగరంలో డ్రైనేజీల నీరు, కంపెనీల కాలుష్యం మూసీలో కలవకుండా ఈ నిర్ణయం తీసుకున్నాను. ఆ నీటిని శుద్ధి చేసేందుకు ఎస్టీపీలు పెట్టడం జరిగిందన్నారు. గేట్ వే ఆఫ్ డిల్లీ, గేట్ వే ఆఫ్ ముంబై ఉంది. ఇప్పుడు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ కూడా ఉంటది. హైదరాబాద్ అభివృద్ధికి అందరూ కలిసి రావాలి. అందుకు మీ అందరి సహకారం కావాలి. రాబోయే రోజుల్లో లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేద్దాం. ఎవరు అడ్డుకున్నా మన ప్రభుత్వం తిప్పి కొడుతుందన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యం, పేద్దోళ్ల రాజ్యం. పేదోళ్లకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. 2014 నుంచి బీఆర్ఎస్ ఒక్క చుక్క నగరానికి తీసుకు రావాలనే ఆలోచన చేయలేదని, తాము మరలా అధికారంలోకి వచ్చాక గోదావరి నీటిని తీసుకురావడానికి ప్రణాళికలు చేసి ముందుకెళ్తున్నామన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. అప్పట్లో ఐటీ- మంత్రిగా ఉన్న వ్యక్తి నగరానికి వచ్చే నీటిని నెత్తి మీద చల్లుకున్నాడు. ఆయన నీళ్ళు చల్లుకున్నంత మాత్రాన చేసిన పాపాలు ఎక్కడికి పోవు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వివిధ ప్రాజెక్టుల నుంచి నగరానికి నీళ్లు తీసుకువచ్చారు. 2014 నుంచి ఒక్క చుక్క నగరానికి తీసుకురావాలనే ఆలోచన చేయలేదు. తిరిగి మేము అధికారంలోకి వచ్చాక గోదావరి నీళ్ళని తీసుకురావడానికి ప్రణాళికలు తయారు చేసి ముందుకెళ్తున్నాం. ఒక వ్యక్తి తాడిచెట్టు- లాగా పెరిగాడు కానీ ఏమి లాభం లేదు. గోదావరి జలాలు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అంటున్నాడు. కానీ వాళ్ళు కట్టిన కాళేశ్వరం.. కూలేశ్వరం అయింది. శ్రీపాద ఎల్లంపల్లి మీ తాత ముత్తాతలు కట్టలేదు. గోదావరి జలాలు నగరానికి వస్తున్నాయంటే శ్రీపాద ఎల్లంపల్లి మూలం. కాకా సూచన మేరకు ప్రాణహిత చేవెళ్లకు అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుగా అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి నామకరణం చేశారు. చేవెళ్లలో రాజశేఖర్ రెడ్డి వేసిన శిలాఫలకం లేదా. కానీ దాన్ని ఆపి రంగారెడ్డి జిల్లాకు అన్యాయం చేశారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు దగ్గర 152 మీటర్ల ఎత్తులో కడతాం అని అడిగాం. 149 మీటర్లకు ఒప్పుకున్నారు. గోదావరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కట్టి 2 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం. చేవెళ్ల, పరిగి, వికారాబాద్ కు నీళ్ళు తీసుకువస్తామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.





## సీఎం ఇంటి కాంపౌండ్ కూల్చివేత

### అభ్యంతరం చెప్పని సీఎం, ఆయన కుటుంబ సభ్యులు

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 8:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలిచారు. రోడ్డు విస్తరణలో భాగంగా సీఎం ఇంటి కాంపౌండ్‌ను అధికారులు కూల్చారు. ఇందుకు సీఎం అడ్డుచెప్పక పోగా.. ఒక్క మాట కూడా మాట్లాడలేదు. సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి ఇంటి కాంపౌండ్‌ను కూల్చారు. ఇంటి చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ మెత్తంను పడగొట్టారు. ఇందుకు సీఎం సహా ఆయన కుటుంబ సభ్యులు ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియా వైరల్ అయ్యాయి. విషయం తెలుసుకున్న జనాలు రేవంత్ రెడ్డిపై ప్రశంసలు కురిపిస్తున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి అందరికీ ఆదర్శం', 'సీఎం తల్చుకుంటే అక్కడ రోడ్డు వేయడాన్నే ఆపేవారు, కానీ ఆలా చేయలేదు', 'ప్రజల శ్రేయస్సే సీఎం కోరుకున్నారు' అని కామెంట్స్ చేస్తున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై పరువునష్టం కేసు

### బీజేపీ పిటిషన్‌ను డిస్మిస్ చేసిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8 :** సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా దాఖలైన పరువునష్టం దావా కేసును సుప్రీంకోర్టు కొట్టివేసింది. తెలంగాణ బీజేపీ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారంటూ రేవంత్‌రెడ్డి ప్రచారం చేయడంపై బీజేపీ పిటిషన్ దాఖలు చేసింది. గత నెలలో ఇదే విషయమై ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ ఉత్తర్వులను బీజేపీ సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. తాజాగా వాదనలు విన్న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. రాజకీయపరమైన అంశాల్లో జోక్యం చేసుకోబోమని తేల్చి చెప్పింది. రాజకీయ నాయకులకు సున్నితమైన మనసు ఉండకూడదని పేర్కొంది. కోర్టులను రాజకీయ యుద్ధ క్షేత్రాలుగా మార్చవద్దని వ్యాఖ్యానించింది.

## 21 నుంచి దసరా సెలవులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్లకు దసరా సెలవులను ప్రకటించింది. దసరా పండుగ నేపథ్యంలో సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3వ తేదీ వరకూ పాఠశాలలకు సెలవులు ఇచ్చింది. అదే విధంగా జూనియర్ కాలేజీలకు సెప్టెంబర్ 28వ తేదీ నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకూ సెలవులు ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

## బీజేపీ తెలంగాణ కమిటీ ప్రకటన



### 8మంది ఉపాధ్యక్షులుగా నియామకం

**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** బీజేపీ తెలంగాణ కమిటీని ప్రకటించింది. 8 మందికి వైస్ ప్రెసిడెంట్లుగా..ముగ్గురికి ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇచ్చింది. వీరితో పాటు- 8 మందిని కార్యదర్శులుగా నియమించింది. ఒకరికి -ట్రెజరర్, మరొకరు జాయింట్ -ట్రెజరర్ గా నియమించింది. వైస్ ప్రెసిడెంట్లుగా బూరనర్సయ్య గౌడ్, కాశం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, జయశ్రీ, కొల్లి మాధవి, గోపి, రాఘునాథ్ రావు, బండ కార్తీక రెడ్డిలను నియమించారు. ఇక ముగ్గురు గౌతమ్ రావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్ లను ప్రధాన కార్యదర్శులుగా నియమించింది. బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలిగా మేకల శిల్పా రెడ్డి, యువ మోర్చ అధ్యక్షురాలిగా గణేశ్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బస్వాపురం లక్ష్మీనర్సింహా, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా క్రాంతి కిరణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నేనావత్ రవి నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార్ జగన్మోహన్ సింగ్ ను నియమించింది.

## భారీగా రద్దయిన నోట్లు పట్టివేత



**హైదరాబాద్,సెప్టెంబర్ 8:** హైదరాబాద్ నగరంలో రద్దయిన పెద్ద నోట్లు- భారీ మెత్తంలో పట్టు-బడ్డాయి. నారాయణగూడ శాంతి థియేటర్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంక్ వద్ద ఇద్దరిని, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 3 బ్యాగుల్లో తనిఖీలు చేయగా.. రూ.2 కోట్లు విలువ చేసే రద్దయిన 500, 1000 నోట్లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తదుపరి విచారణ నిమిత్తం నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## ఓటేయలేమని చెప్పడం విడ్డూరం

### ఉపరాష్ట్రపతి ఎన్నకకు బిఆర్ఎస్ దూరంపై ఎంపి చామల



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఓటు వేయలేమని భారత రాష్ట్ర సమితి చెప్పడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే లోక్‌సభలో భారత రాష్ట్ర సమితికి సున్నా సీట్లు వచ్చాయని గుర్తు చేసిన ఆయన.. యూరియా ఇవ్వలేదు కాబట్టి ఎన్నికలకు దూరంగా ఉన్నాం, కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్రసమితిని ఇబ్బంది పెడుతోంది కాబట్టి ఎన్నికల్లో పాల్గొనడం లేదని ఉత్తుత్తి కబుర్లు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విపక్షాల అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఏ పార్టీకీ చెందిన వారు కాదని, ప్రజాస్వామ్యం గురించి మంచి అవగాహన ఉన్న వ్యక్తికి ఓటు- వేయకపోవడం, ఎన్నికలకు దూరంగా ఉండటం చూస్తే లోక్‌సభ, రాజ్యసభలో కూడా భారత రాష్ట్ర సమితి అవసరం లేని పార్టీగా మారిపోయిందని ఎద్దేవా చేశారు.




## ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనుడు కేసీఆర్

### రాష్ట్రాన్ని నాశనం చేసిన బీఆర్ఎస్.. మేడిగడ్డ కుంగిందని చెబితే ఎదురుదాడి

### టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణలో ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అగ్రనాయకత్వంపై భట్టి విక్రమార్క మరోసారి నిప్పులు చెరిగారు. పాలన పరంగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ నాశనం చేసిందని మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మేడిగడ్డ అంశంపై తాము మాట్లాడితే.. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు చేస్తోందంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారని తెలిపారు. మేడిగడ్డ కుంగిందని వాస్తవాలు చెప్పిన కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ నేతలు తప్పుపడుతున్నారన్నారు. హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో దోచుకోవడం వల్లే.. కేసీఆర్ రెండో సారి తన కేబినెట్‌లో హరీశ్ రావును అవకాశం ఇవ్వలేదని ఆయన వివరించారు. తెలంగాణలో పాలనతోపాటు- ఆర్థిక పరంగా గాడిన పెడుతున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు.. అధికారంలోకి రాగానే రుణ మాఫీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు- రైతు భరోసా కింద ఇచ్చామన్నారు. దేశంలోనే రైతులకు ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ చేసిందని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.. దాదాపు రూ. లక్ష కోట్లు- సంక్షేమ కోసం ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ కుల గణన చేస్తామన్నారని.. ఆ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కుల గణన చేసి చూపించామని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇక స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం బిల్లులు తీసుకొని వచ్చామన్నారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. రిజర్వేషన్లకు ముకుతాడు వేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి, నెట్టెంపాడు ,శ్రీశైలం, నాగార్జున సాగర్, దేవాదుల ప్రాజెక్టులు మనమే నిర్మించామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆయన గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడం దేశానికి చాలా అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసికట్టు-గా పనిచేసి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ లేదా ప్రభుత్వ పదవిలో ఏదో ఒకటి తప్పకుండా వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అజేయంగా ఉండేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేపట్టే ప్రతి పనికి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు- కేబినెట్ అంతా అండగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు, సవాళ్లను ఎదుర్కొని న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నాం. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని భారత రాష్ట్ర సమితి పెట్టింది. 42 శాతం రిజర్వేషన్ బిల్లును భాజపా రాష్ట్రపతి దగ్గర ఆపింది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితి, భాజపా కుట్ర దాగి ఉందని భట్టి విమర్శించారు.

## ఏసీబీకి పట్టుబడ్డ ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి



**మద్దూరు,సెప్టెంబర్ 8:** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం మద్దూరు మండలంలోని అప్పిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఒక రైతుకు సంబంధించి ఐదు గుంటల పొలాన్ని పాస్బుక్లో ఎంట్రీ చేసేందుకు 5000 రూపాయల లంచం డిమాండ్ చేశాడు ఆ రైతు ఎంత వేడుకున్న ఆర్ ఐ వినకుండా డబ్బులు ఇస్తే గాని పని జరగదు అని తేల్చి చెప్పాడు. తప్పని పరిస్థితుల్లో రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు సోమవారం పక్కా ప్రణాళికలతో మహబూబ్ నగర్ ఏసీబీ, డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలో వారి సిబ్బంది కలిసి లంచం డబ్బులను పట్టుకొని ఆర్ ఐ ని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కార్యాలయంలో మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు.

## వందరోజుల్లో మేడారం అభివృద్ధి పనులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** మేడారం, బాసర ఆలయాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మేడారం అభివృద్ధి పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని, ఈ వారంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని అధికారులకు చెప్పారు. జాతరకల్లా సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మేడారం అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను సీఎం పరిశీలించారు. మేడారం మహాజాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. పూర్తిగా సహజసిద్ధమైన రాతి కట్టడాలతో నిర్మాణాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ప్రవేశం, బయటకు వెళ్లే దారి, పార్కింగ్ తదితర ఏర్పాట్లు- ఉండాలి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలి. బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధిలో స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు సీఎం దిశానిర్దేశంచేశారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తలసరి ఆదాయంలో తెలంగాణ ఫస్ట్

### వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో ముందంజ

### బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి

**హైదరాబాద్,సెప్టెంబర్ 8 :** తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ అని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో తెలంగాణ తొలి స్థానంలో ఉందని చెప్పారు. కర్ణాటక, హరియాణాను అధిగమించి తెలంగాణ రికార్డు సాధించిందని పేర్కొన్నారు. వార్షిక రుణ ప్రణాళికలో రాష్ట్రం మొదటి క్వార్టర్‌లోనే 33.64 శాతం సాధించింది. ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు రుణాలు ఇవ్వాలి. వ్యవసాయ అనుబంధ రంగాలకు విరివిగా రుణాలు ఇవ్వండి. ఆస్తుల తాకట్టు-, ఫిక్స్‌డ్ డిపాజిట్ల పేరుతో రైతులను ఒత్తిడి చేయవద్దన్నారు. వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావిస్తున్నాం. అన్నదాతల పక్షాన రుణమాఫీ, రైతు-భరోసా పేరిట బ్యాంకులకు రుణాలు జమ చేశాం. రూ.30 వేల కోట్లు- రైతుల పక్షాన బ్యాంకులకు రాష్ట్రప్రభుత్వం జమ చేసింది. బ్యాంకింగ్ రికవరీ చరిత్రలో ఇది ఒక రికార్డు అని భట్టి విక్రమార్క తెలిపారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
9 సెప్టెంబర్ 2025
కరీంనగర్


# తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం

- డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తుమ్మిడిహట్టి కోసం సవరించిన డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. నీటిపారుదలశాఖ అధికారులతో ఉత్తమ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల భద్రత, వినియోగాన్ని నిర్ధరించేందుకు వర్షాకాలం ముందే చర్యలు తీసుకుంటున్నట్లు- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని ప్రాజెక్టుల్లో దశలవారీగా పూడికతీతకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉత్తమ్ సూచించారు.సమ్మక్క-సారక్క ఆనకట్ట విషయంపై ఈ నెల 23న టీఏసీ సమావేం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నివేదిక సమర్పించడంతోపాటు- ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ కోసం ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. పీఎంకేఎస్‌వై పథకం ద్వారా నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణలో ఎన్డీఎస్‌ఏ నివేదిక ప్రకారం ముందుకెళ్తామని అన్నారు. వరద తగ్గిన వెంటనే ఐఐటీ-లాంటి సంస్థలతో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పాలమూరు, రంగారెడ్డి, జూరాల, కల్వకుర్తి ప్రాజెక్టులను ప్రాధాన్యంగా పరిగణించాలి. 4 ప్రాజెక్టుల భూ సేకరణ, పునరావాసం, అటవీ అనుమతులు, పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలి. డిండి, ఎస్ఎల్‌బీసీ, పెండ్లిపాక, నక్కలగండి, కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. భూసేకరణ వేగవంతం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. దేవాదుల ప్రాజెక్టు 3, 6 ప్యాకేజీల పనులు వేగవంతం చేయాలి. తదుపరి కేబినెట్ సమావేశానికి పురోగతి నివేదిక సమర్పించాలి. మరోవైపు ఎస్ఎల్‌బీసీ పనుల కోసం హెలిబోర్న్ సర్వే విషయంపై ఎన్జీఆర్ఐ, హిమాలయన్ హెలీ సర్వీసెస్, జేపీ అసోసియేట్స్ ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ వద్ద 2 హెలిప్యాడ్‌లను సర్వే కోసం ఉపయోగించు కోవచ్చని అధికారులు తెలిపారు. డీజీసీఏ, ఇతర అనుమతుల పక్రియను వేగవంతం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధ్యయనాలు కొనసాగించాలన్నారు.

# పార్టీ నిర్ణయం మేరకే కవిత సస్పెన్షన్

**అందరితో చర్చించిన తరవాతే నిర్ణయం**

**కాళేశ్వరం నీరు వాడుకుంటూ బద్నాం చేస్తారా**

**మీడియా సమావేశంలో కేటీఆర్ విమరంశలు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** మాజీ ఎమ్మెల్సీ కవితను పార్టీ బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడం పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయమని వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు. అందరితీఓ చర్చించి తీసుకున్న నిర్ణయమని అన్నారు. సస్పెన్షన్ చేసిన తర్వాత కవిత తన ఎమ్మెల్సీ పదవికి, పార్టీ ప్రధాన సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంపై కవిత సోదరుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తొలిసారిగా స్పందించారు. తెలంగాణ భవన్‌లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీలో చర్చించిన తర్వాతే పార్టీ అధినేత కేసీఆర్ ఆ నిర్ణయం తీసుకున్నారని కెటిఆర్ స్పష్టం చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత కవిత ప్రెస్‌మీట్ పెట్టి హరీశ్‌రావు, సంతోష్‌లను టార్గెట్ చేస్తూ.. ఆరోపణలు చేశారు. హరీశ్, సంతోష్‌లు పక్కన ఉంటారు కానీ తెలంగాణ గురించి, కెటిఆర్ గురించి ఆలోచించే వ్యక్తులు కాదని కెటిఆర్‌కు సూచించారు. వాళ్లను పక్కనపెడితే పార్టీ బతుకుతుందని, తన తండ్రి పేరు నిలబడుతుందని ఆమె అన్నారు. అయితే తాజాగా తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కేటీఆర్‌ను కవిత గురించి ప్రశ్నించారు. దీనికి ఆయన కవిత చేసిన వ్యాఖ్యలపై పార్టీలో చర్చించిన తర్వాత అధినేత నిర్ణయం తీసుకున్నారని.. ఇంకా ఆ విషయంలో స్పందించడానికి ఏమీ లేదని చెప్పారు. దీంతో పాటు ఉప రాష్ట్రపతి ఎన్నికలకు కూడా తమ పార్టీ దూరంగా ఉంటుందని కెటిఆర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టే సిబిఐకి కాళేశ్వరం కేసు అప్పగించారని తెలిపారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఏమీ తేల్చలేదని కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. కాళేశ్వరం నీటిని వాడుకుంటూ ప్రాజెక్టును బద్నాం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేసినందుకు ప్రజలకు సిఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని అన్నారు. కొండపోచమ్మ నుంచి గ్రావిటీ-ద్వారానే గండిపేటకు నీరు వస్తుందని, మూసి ప్రాజెక్టులో విడతల వారి దోపిడి జరుగుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్‌ఎంసి ఎన్నికల తర్వాత ఉచిత మంచినీటి పథకాన్ని ఎత్తి వేస్తారని ఎద్దేవా చేశారు. యూరియా ఇచ్చిన వారికి ఓట్లు- వేస్తామని చెప్పామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థుల్లో ఇద్దరు మంచివారని కెటిఆర్ తెలియజేశారు. కానీ వారు కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ- చేస్తున్నారని, బిజెపి కాంగ్రెస్ రైతులను వేధింపులకు గురిచేస్తున్నాయని అన్నారు. నోటా లేదు కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉంటున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ లో చేరానని కడియం శ్రీహరి కూడా చెప్పారని.. ఇంకా విచారణ ఏముంది? అని వారితో సిఎం సమావేశం పెట్టడం ద్వారా ఏం సందేశం ఇస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు.

**చర్లపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత సిగ్గుచేటు**

మహారాష్ట్ర పోలీసులు వచ్చి 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ ను పట్టుకుంటే తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 12 వేల కోట్ల డ్రగ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి, ఇక్కడి కంపెనీలో కార్మికులుగా చేరి, నెలల తరబడి పనిచేసి అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నారని నిర్ధారించారని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత నీకు, పోలీసులకు సమాచారం లేకుండా 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుకున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. 21 నెలల నుంచి ఆ డ్రగ్స్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమైనా ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. ఇంత మొత్తంలో డ్రగ్స్ దొరకడం భారతదేశంలోనే ఇది రెండో ఘటన అని కేటీఆర్ తెలిపారు.



# కేంద్రం కావాలనే యూరియా కుట్రలు

**బీజేపీతో బీఆర్ఎస్ లోపాయకారి మద్దతు**

**రైతులు ఆందోళన చెందుతున్నా కేంద్రం రాజకీయం**

**మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** కేంద్రప్రభుత్వం యూరియా ఇవ్వలేదని, అందుకే సమస్యలు వస్తున్నాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే యూరియా కొరత వచ్చిందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్‌రావుకి ఎరువుల గురించి ఏమీ తెలియదని విమర్శించారు. రాంచందర్‌రావు సోయి లేకుండా మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. ఆయనకు రాజకీయ విమర్శలు తప్పా, రైతుల సమస్యలు పట్టవా? అని ప్రశ్నించారు. యూరియా కోసం ఎప్పుడైనా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారా..? అని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డితో సహా మంత్రులు, ఎంపీలు యూరియాపై కేంద్ర ప్రభుత్వం పెద్దలను కలసి విజ్ఞప్తి చేశారని గుర్తుచేశారు. యూరియా ఉత్పత్తి, సరఫరా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని చెప్పుకొచ్చారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతులు పాజిటివ్‌గా ఉన్నారని ఉద్ఘాటించారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉందని.. దాన్ని ఆసరాగా చేసుకుని బీజేపీ, బీఆర్ఎస్‌లు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఆపేశారని గుర్తుచేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు యూరియా కొరతకు బాధ్యత వహించాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. యూరియా సమస్యను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎరువుల అంశంపై సంబంధిత కేంద్ర మంత్రి స్పందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పోరుబాట పడుతామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఎరువుల కొరతతో రైతులు ఆందోళనలో ఉన్నారని మంత్రి తెలిపారు. ఎరువుల విషయంలో తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. ఎరువుల తయారీ, సరఫరాపై పూర్తి ఆధిపత్యం కేంద్రానిదే అని రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత రావాలనేది ఉద్దేశం కాదని చెప్పారు. బిజెపితో బిఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎరువుల సమస్య ఉందనేది వాస్తవం అని పేర్కొన్నారు. ఎరువుల బాధ్యత వహించాల్సిన వాళ్లు నిమ్మకు నీరెత్తినట్లు- ఉన్నారని, క్షేత్రస్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతులకు సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఏమీ లేదని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్దేశపూర్వకంగా 4 నెలలుగా ఉత్పత్తి జరగట్లేదని విమర్శించారు. రామగుండం కర్మాగారం ఉత్పత్తి చేసి ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, రాష్ట్రానికి 11 లక్షల టన్నులకు గాను 5.2 లక్షల టన్నుల ఎరువులే వచ్చాయని తెలియజేశారు. ఎరువుల వైఫల్యం బాధ్యత బిజెపి తీసుకోవాల్సిందేనని రాజకీయ కక్ష ఉంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై తీర్చుకోవాలని సూచించారు. రైతుల సహకారంతో బిజెపికి వ్యతిరేకంగా ఒత్తిడిని తెస్తామని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు- ఎటువైపో చెప్పాలని పొన్నం ప్రభాకర్ బిఆర్ఎస్‌కుప్రశ్నల వర్షం కురిపించారు. తమ ప్రభుత్వంపై బీజేపీ , బీఆర్ఎస్ కుమ్మకై కుట్ర చేస్తున్నాయని ధ్వజమెత్తారు.

# మొసలి కన్నీరు కార్చడంలో కేటీఆర్ దిట్ట

**ములుగు ఘటనపై మంత్రి సీతక్క ప్రకటన**



**హైదరాబాద్,సెప్టెంబర్ 8:** ములుగు మల్టిపర్పస్ వర్కర్ మైదం మహేశ్ జీతం ఆలస్యానికి ప్రభుత్వానికి సంబంధం లేదని, జీతాన్ని ప్రాసెస్ చేయడంలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరిని విధుల్లోంచి తొలగించామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మైదం మహేశ్ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కేటీఆర్ వాడుకుంటు-న్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ హయాంలో పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రాక సమ్మెలు చేసిన రోజులు ప్రజలు మరిచిపోలేదని అన్నారు. సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా కలెక్టరేట్ల ఎదుట పారిశుధ్య కార్మికులు నిరసనలు చేస్తే పట్టించుకోని కేటీఆర్ ఇవాళ మొసలి కన్నీరు కారుస్తున్నారని చెప్పారు. వేలాది పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల్లాగే ప్రతి నెల జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ఇందుకోసం గ్రీన్ ఛానెల్ విధానాన్ని ప్రవేశపెట్టి, జీతాలు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎప్పుడు జీతం వస్తుందో తెలియని పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. మైదం మహేశ్ జీతం ప్రాసెస్ చేయడానికి కారకులైన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశామని, బిల్ కలెక్టర్ ను విధుల్లోంచి తొలగించామని, అదే విధంగా మహేశ్ కుటు-ంబానికి ఆర్థిక సాయం కూడా అందించామని చెప్పారు. ములుగు నూతన మున్సిపాలిటీగా ఏర్పా-టైయ్యిందని, ఈ క్రమంలో పంచాయతీ పద్దు నుంచి మున్సిపాలిటీ శాఖలోకి కార్మికులను మార్చి జీతాల చెల్లింపు పక్రియ కొనసాగుతోందని తెలిపారు.




# అందుబాటులోకి కోకాపేట్ నియోపోలీస్ ట్రంపెట్

**లంఛానయినిగా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,సెప్టెంబర్ 8 :** కోకాపేట వద్ద నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హెచ్‌ఎండీఏ నిర్మించిన నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాన్ని ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేస్తూ ట్రంపెట్‌ను నిర్మించారు. నియో పోలిస్ ప్రాంతంలో భారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. దీంతో నియోపోలిస్, కోకాపేట ప్రాంతంలో భారీగా ఐటీ- కంపెనీలు తరలి రానున్నాయి. ఫ్యూచర్ ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రంపెట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్రంపెట్ జంక్షన్‌తో మోకిల, శంకర్‌పల్లి ప్రాంతాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. నియో పోలిస్ నుంచి ట్రంపెట్ ద్వారా 20 నిమిషాల్లో ఎయిర్ పోర్ట్ చేరుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అలాగే నియోపోలిస్ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలికి ఈజీగా కనెక్టివిటీ- ఉంటుందని పేర్కొంటు-న్నారు. ఓఆర్ఆర్‌కు కనెక్ట్ చేసేందుకు నియోపోలిస్ వద్ద ట్రంపెట్‌కి రెండు చోట్ల టోల్ గేట్స్ ఏర్పాటు చేశారు. ఈ నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితోపాటు- పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. కోకాపేట వద్ద నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానికులు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో ఆయన వారికి అభివాదం తెలిపారు.

# మహిళా ఆర్చర్ చికితకు అభినందన



**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తనిపర్తిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చికిత తనిపర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళగా చికిత తనిపర్తి రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో సీఎంను ఆమె కలిశారు. ఒలింపిక్స్‌లో పతకం సాధించేందుకు ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చికితకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇటీవల చైనాలోని షాంఘైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు- రజత పతకాన్ని ఆమె సాధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాజేందర్ రావు తదితరులు చికిత వెంట ఉన్నారు.

# మున్నేరుకు ఇరువైపులా కరకట్టలు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్,సెప్టెంబర్ 8 :** మున్నేరు ముంపు బాధితులకు ఇబ్బంది లేకుండా కరకట్టలు నిర్మించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు, ఏజెన్సీల సమన్వయంతో కరకట్టలు నిర్మించాలన్నారు. నీటిపారుదల, ఆర్ అండ్ బీ అధికారులతో మంత్రి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఖమ్మం మున్నేరు కరకట్టల నిర్మాణం, కేబుల్ వంతెన నిర్మాణాలపై ఆరా తీశారు. ఏప్రిల్ చివరి నాటికి కేబుల్ వంతెన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రూ.180 కోట్ల వ్యయంతో కేబుల్ వంతెన నిర్మాణం, రూ.690 కోట్లతో మున్నేరు కరకట్టల నిర్మాణం చేపట్టినట్లు- తెలిపారు. మున్నేరుకు రెండువైపులా ఏకకాలంలో కరకట్టలు నిర్మించాలన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై ముందే చెప్పాం

**బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు**



**హైదరాబాద్,సెప్టెంబర్ 8:** బీసీ రిజర్వేషన్లపై లీగల్ సమస్యలు వస్తాయని ముందే చెప్పామని బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. న్యాయ నిపుణులను ముందు సంప్రదించారా? అని రిజర్వేషన్ల విషయంలో బీజేపీ ఎక్కడ అడ్డుపడింది? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేయలేక తమపై నెపం వేయవద్దని దుయ్యబట్టారు. రాష్ట్రంలో బిజెపికి అధికారం ఇస్తే బిసిల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తెలియజేశారు. కాంగ్రెస్‌కు చిత్త శుద్ధి లేకుండా తమపై నిందలు వేస్తున్నారని రాంచందర్ ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజలను కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరుతో ద్రోహం చేసిందని ఆరోపించారు. తెలంగాణ బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు కల్పించకుండా కామారెడ్డి గడ్డ మీద మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదన్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన రూ.3వేల కోట్లు ఆగిపోయాయని చెప్పారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు రాజ్‌నాథ్ సింగ్ వస్తున్నారని, అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..



# నేడే ఉపరాష్ట్రపతి ఎన్నిక

- ఎన్డీఏ అభ్యర్థిగా రాధాకృష్ణన్.. ఇండి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి
- ఉదయం పది గంటలకు పోలింగ్ ప్రారంభం
- సాయంత్రం 5 వరకు జరుగనున్న పోలింగ్
- సాయంత్రి 6 నుంచి ఓట్ల లెక్కింపు..వెంటనే ఫలితం ప్రకటన





**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవికి మంగళవారం ఎన్నిక జరుగనుంది. ఈ మేరకు ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. పార్లమెంటు ఉభయసభల సభ్యులుగా ఉన్నవారు మంగళవారం జరిగే ఎన్నికలో ఓటేస్తారు. ఈ ఎన్నకలను తెలంగాణకు చెందిన బిఆర్ఎస్ బహిష్కరించింది. అలాగే ఒడిషాకు చెందిన బిజూ జనతా దళ్ కూడా ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకుంది. పాలక ఎన్డీఏ తరఫున మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ (67), విపక్ష 'ఇండీ' కూటమి నుంచి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి (79) పోటీచేస్తున్నారు. అన్ని పార్టీల ఎంపీలూ ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఈ ఎన్నికకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ రిటర్నింగ్ అధికారిగా ఉన్నారు. పార్లమెంటు భవనంలోని వసుధలో ఎఫ్-101 గదిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు ఓట్లు- లెక్కించి ఫలితం ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల మద్దతు కోరిన సుదర్శన్‌రెడ్డి కూడా దేశ రాజధానికి వచ్చేశారు. తాను ఏ పార్టీ తరఫునా పోటీ చేయడం లేదని, రాజకీయాలకతీతంగా తనకు ఓటు వేయాలని ఆయన ఉభయ సభల ఎంపీలకు లేఖ రాశారు.తమ ఎంపీలు ఓట్లు సక్రమంగా వేసేందుకు వీలు కల్పిస్తూ రెండు కూటములూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. బీజేపీ ఎంపీలకు ఆ పార్టీ అధినాయకత్వం తలపెట్టిన రెండ్రోజుల వర్క్‌షాప్ ఆదివారం ఢిల్లీలో మొదలైంది. ప్రధాని మోదీ దీనికి హాజరయ్యారు. ఈ క్రమంలో సోమవారం ఎన్డీఏ ఎంపీలతో కలిసికట్టుగా వ్యూహరచనకు దిగారు. ఇక విపక్ష ఎంపీలకు కాంగ్రెస్ సోమవారం మధ్యాహ్నం సంవిధాన్ సదన్ సెంట్రల్ హాలులో మాక్‌పోల్ నిర్వహించి.. ఓటు ఎలా వేయాలో వివరించారు.ఉభయసభల్లో ఎన్డీఏకే సంఖ్యాబలం ఉంది. రెండు సభల్లో మొత్తం 788 మంది సభ్యులకు గాను ప్రస్తుతం 781 మందికి గాను లోక్‌సభలో 542, రాజ్యసభలో 239 మంది ఉన్నారు. ఎన్డీఏకి 425 మంది, ఇండీ కూటమికి 311 మంది, ఇతర ప్రతిపక్షాలకు 45 మంది సభ్యులున్నారు. ఇతర ప్రతిపక్షాల్లో వైసీపీ (11).. ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేడీ (7) మద్దతు కోసం ఆ పార్టీ అధినేత, ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్‌కు ప్రధాని మోదీ స్వయంగా ఫోన్ చేశారు. సరైన సమయంలో తమ నాయకత్వం నిర్ణయం తీసుకుంటుందని బీఆర్ఎస్ ఎంపీ కె.సురేశ్‌రెడ్డి మీడియాకు తెలిపారు. అయితే ఈ రెండు పార్టీలు తాజాగా ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయించాయి. బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్నారు.శిరోమణి అకాలీదళ్ వంటి ఏకసభ్య పార్టీలు, స్వతంత్రులు ఎటు- మొగ్గుతారో చూడాల్సి ఉంది. రహస్య బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరుగనున్నందున.. అధికార కూటమి నుంచి సుదర్శన్‌రెడ్డికి క్రాస్‌ఓటింగ్ జరుగుతుందని కాంగ్రెస్ ఆశాభావంతో ఉంది. అటు బీజేపీ కూడా.. తమిళనాడు ఎంపీల్లో కొందరు తమ రాష్ట్రానికే చెందిన రాధాకృష్ణన్ వైపు మొగ్గుచూపుతారని అంచనా వేస్తోంది. దళిత, ఆదివాసీ ఎంపీలందరూ జస్టిస్ సుదర్శన్‌రెడ్డికే మద్దతివ్వాలని తమిళనాడుకు చెందిన వీసీకే ఎంపీ తిరుమావళవన్ ఒక లేఖలో పిలుపిచ్చారు. ఆయన పార్టీకి లోక్‌సభలో ఇద్దరు సభ్యులున్నారు. 2002 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భైరాన్‌సింగ్ షెకావత్‌కు 454 ఓట్లు- రాగా.. ఆయనపై బరిలోకి దిగిన కాంగ్రెస్ సీనియర్ నేత సుశీల్‌కుమార్ షిండేకు 302 ఓట్లు- వచ్చాయి. వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనదు 516 ఓట్లు- సాధించగా.. ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి కేవలం 244 ఓట్లు- వచ్చాయి. 2022 ఎన్నికల్లో జగదీప్ ధన్‌ఖడ్‌కు 520 ఓట్లు- వచ్చాయి. విపక్షాల ఐక్య అభ్యర్థి మార్గరెట్ ఆల్వా కేవలం 182 ఓట్లు- సాధించారు. ఈసారి ఎన్డీఏ అభ్యర్థికి 500 ఓట్లలోపే వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిపక్షాలు తమకు ఉన్న మొత్తం 324 ఓట్లు- సాధించినప్పటికీ.. అన్ని ఎక్కువ ఓట్లు- పొంది ఓడిపోవడం ఇదే మొదటిసారి అవుతుంది. చెల్లని ఓట్లపై రెండు కూటముల్లో ఆందోళన నెలకొంది. 2022లో 15 మంది ఎంపీల ఓట్లు- చెల్లకపోవడమే దీనికి కారణం. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంపీలకు కూడా ఓటు- వేయడం రాకపోతే ఎలాగని ఉభయ కూటముల నేతలు తలలు పట్టుకుంటున్నారు. ఎంపీలు తమ ఓటింగ్ ప్రాధాన్యాలను అక్షరాల్లో కాకుండా అంకెల ద్వారా సూచించాలని.. కానీ కొందరు అది గ్రహించలేక పోతున్నారని వారు చెబుతున్నారు. అంతేగాక.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిర్దిష్ట పెన్నులతోనే వారు తమ ప్రాధాన్యాలను తెలుపవలసి ఉంటుంది. మరే ఇతర పెన్నులు వాడినా ఓటు చెల్లదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతి 15 మంది పార్టీ ఎంపీలకు ఒక సమన్వయకర్తను నియమించింది. ప్రతిపక్ష సభ్యులను సమన్వయపరిచేందుకు ప్రత్యేక బృందాలను మోహరించింది.

## సంపాదకీయం



# లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుం డటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు.ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్ధిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

# ఆత్మప్రబోధానుసారం ఓటేయండి

### ఎంపీలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి వినతి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** ఆత్మప్రబోధానుసారం ఓటేయాలని ఇండియా కూటమి తరఫున బరిలో నిలిచిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి.. పార్లమెంటు సభ్యులను కోరారు. దేశం పట్ల ప్రేమ ఉంటే తనను ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని, తాను వ్యక్తిగా మద్దతు కోరడం లేదని అన్నారు. కొన్ని దశాబ్దాల పాటు ప్రజాసేవలో అనుభవం ఉన్న తనకు ప్రజాస్వామ్య తీరుతెన్నులు తెలుసునని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. తనకు అవకాశమిస్తే పార్లమెంటరీ సంప్రదాయాలను నిష్పాక్షికంగా, హుందాగా పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. తాను మాజీ ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను అనుసరిస్తూ జాతీయ ప్రయోజనాలను కాపాడతానన్నారు. తక్షణ రాజకీయ ఒతిళ్లకు లోను కాకుండా.. సమాఖ్య స్ఫూర్తిని పరిరక్షిస్తానని, నిబంధనల్ని అమలు చేయడంతోనే సరిపెట్టుకోకుండా చర్చల పవిత్రతను కాపాడుతానని హామీ ఇచ్చారు.సర్వసత్తాక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా భారతదేశ విలువలను గౌరవించేందుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీకీ విధేయంగా ఉండాల్సిన అవసరం లేదని, ఏ పార్టీ విప్ జారీ చేయదని తెలిపారు. రహస్య బ్యాలెట్ ప్రకారం ఓటింగ్ జరుగుతుందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ తమ అంతరాత్మ ప్రభోదాన్ని అనుసరించాల్సిన నైతిక బాధ్యత ఉందన్నారు. ఈ మేరకు ఉభయ సభల ఎంపీలకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆదివారం లేఖ రాశారు. తనను ఎన్నుకుంటే.. పార్లమెంట్ సంప్రదాయాన్ని కాపాడినట్లు, చర్చల హుందాతనాన్ని పునరుద్ధరించినట్లు అవుతుందన్నారు. తనకు ఓటు వేయడం భారతదేశ స్ఫూర్తికి ఓటు వేయడమేనని, భవిష్యత్తు తరాలు గర్వపడేలా మన రిపబ్లిక్‌ను కాపాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామిక విలువలు క్షీణిస్తున్నాయని, హక్కులు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.




# తటస్థంగా బీఆర్ఎస్

### ఓటింగ్ దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు సమాచారం

**హైదరాబాద్, సెప్టెంబర్ 8:** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎవరికి ఓటేయాలో తేల్చుకోలేక పోయింది. దీంతో నేడు జరుగనున్న భారత ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ ఒక నిర్ణయానికి వచ్చినట్టు- తెలుస్తోంది. ఎన్డీఏ, ఇండియా కూటమి.. రెండూ తెలంగాణకు ద్రోహం చేశాయంటోన్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో తటస్థ వైఖరి అవలంభించాలని చూస్తున్నట్టు సమాచారం. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్టు, ప్రస్తుతం దేశ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇదే సరైన నిర్ణయమని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నట్టుగా ఆ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది. దీనికి సంబంధించి నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉంది. బీఆర్ఎస్‌కు రాజ్యసభలో నలుగురు సభ్యులు ఉన్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ తాజా నిర్ణయంతో తెలంగాణ కాంగ్రెస్ అగ్గి మీద గుగ్గిలమవుతోంది. బీఆర్ఎస్ బీజేపీ చీకటి ఒప్పందం బట్టబయలు అయిందని ఆ పార్టీ విమర్శిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నికకు దూరం ఉండడం పరోక్షంగా బీజేపీకి మేలు చేయడం మాత్రమే అని చెడ్డీలు వేసుకొని రాజకీయాలను టీ-వీలో చూసే పిల్లవాడికి కూడా తెలుసు అంటూ ఆ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు. ఇదే బీఆర్ఎస్- బీజేపీ అసలు స్వరూపమని కూడా సామా విమర్శించారు.

# జస్టిస్ సుదర్శన్ రెడ్డికే ఓవైసీ మద్దతు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మజ్లిస్ తన మద్దతు ప్రకటించింది. సీఎం రేవంత్‌రెడ్డి మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీకి ఫోన్ చేసి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరిన నేపథ్యంలో.. ఆ మేరకు పార్టీ నిర్ణయం తీసుకుందని తెలిపింది. ప్రస్తుత పరిస్థితుల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వడమే సమంజసమని భావిస్తున్నట్లు ఒవైసీ పేర్కొన్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపినట్లు- 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఆయనకే తమ ఓటు అని ఓవైసీ ప్రకటించారు. మజ్లస్ పక్షాన పార్లమెంటులో ఓవైసీకి ఒక్కరికే ఓటుంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలో తొలి ఓటు వేయనున్న మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8 :** ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు- హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేలను ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్షన్ ఏజెంట్లుగా నియమించారు. మంగళవారం ఉదయం ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి డిన్నర్ ఇచ్చారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు బిజూ జనతాదళ్ దూరం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం జరగనున్న నేపథ్యంలో పలు రాజకీయ పార్టీలు తమ నిర్ణయాలను ప్రకటిస్తున్నాయి. ఈ ఎన్నికలకు దూరంగా ఉండనున్నట్లు- ఇప్పటికే భారత రాష్ట్ర సమితి ప్రకటించగా.. తాజాగా ఒడిశాలోని ప్రధాన ప్రతిపక్షపార్టీ బిజూ జనతాదళ్ సైతం అదే వైఖరిని అవలంబిస్తూ నిర్ణయం తీసుకుంది. మంగళవారం జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్‌లో తమ పార్టీ ఎంపీలు దూరంగా ఉంటారని బీజేడీ రాజ్యసభ ఎంపీ సస్మిత్ పాత్రా దిల్లీలో వెల్లడించారు. పార్టీ ఎంపీలు, రాజకీయ వ్యవహారాల కమిటీ-(పీఏసీ)తో సంప్రదింపుల అనంతరం బీజేడీ అధినేత, మాజీ సీఎం నవీన్ పట్నాయక్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు- దిల్లీలో ప్రకటించారు. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమిలకు తమ పార్టీ సమాన దూరం కొనసాగించాలనే విధానంలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. తమ దృష్టి అంతా రాష్ట్రాభివృద్ధి, 4.5 కోట్ల మంది ప్రజల అభ్యున్నతిపైనేనని పాత్రా స్పష్టం చేశారు. బిజూ జనతాదళ్‌కు రాజ్యసభలో ఏడుగురు ఎంపీలున్నారు. ఉపరాష్ట్రపతి పోలింగ్ మంగళవారం జరగనుంది. ఎన్డీయే అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పోటీ-పడుతుండగా.. విపక్ష కూటమి తరఫున తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్‌రెడ్డి బరిలో ఉన్న విషయం తెలిసిందే.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
5 కరీంనగర్ మంగళవారం 9 సెప్టెంబర్ 2025

# బ్రేక్ ఫాస్ట్‌లో ఇడ్లీ తింటున్నారా?

## అయితే ఈ విషయాలను తెలుసుకోండి..!



రోజూ అందరూ అనేక రకాల బ్రేక్‌ఫాస్ట్‌లను చేస్తుంటారు. కొందరు ఇడ్లీలను తింటే కొందరు దోశ లేదా పూరీలను, ఇంకొందరు ఉప్మా వంటివి తింటారు. అయితే సాధారణంగా చాలా మంది తినే అల్పాహారాల్లో ఇడ్లీలు ముందు వరుసలో ఉంటాయని చెప్పవచ్చు. వీటిని నూనె లేకుండా తయారు చేస్తారు. కనుక తేలిగ్గా జీర్ణమవుతాయి. చిన్నారులు, వృద్ధులకు కూడా ఇడ్లీలు సులభంగా జీర్ణమవుతాయి. కనుక ప్రయాణాల్లో ఉన్నప్పుడు కూడా చాలా మంది ఇడ్లీలను తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఇడ్లీ దక్షిణ భారత దేశ ప్రజలకు ప్రధానమైన అల్పాహారంగా ఉంది. బియ్యం, మినప్పప్పును ఉపయోగించి సాధారణంగా ఎవరైనా ఇడ్లీలను తయారు చేస్తారు. అయితే పలు ఇతర పదార్థాలను కూడా వీటి తయారీకి ఉపయోగిస్తారు.

రోజూ అందరూ అనేక రకాల బ్రేక్‌ఫాస్ట్‌లను చేస్తుంటారు. కొందరు ఇడ్లీలను తింటే కొందరు దోశ లేదా పూరీలను, ఇంకొందరు ఉప్మా వంటివి తింటారు. అయితే సాధారణంగా చాలా మంది తినే అల్పాహారాల్లో ఇడ్లీలు ముందు వరుసలో ఉంటాయని చెప్పవచ్చు. వీటిని నూనె లేకుండా తయారు చేస్తారు. కనుక తేలిగ్గా జీర్ణమవుతాయి. చిన్నారులు, వృద్ధులకు కూడా ఇడ్లీలు సులభంగా జీర్ణమవుతాయి. కనుక ప్రయాణాల్లో ఉన్నప్పుడు కూడా చాలా మంది ఇడ్లీలను తినేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఇడ్లీ దక్షిణ భారత దేశ ప్రజలకు ప్రధానమైన అల్పాహారంగా ఉంది. బియ్యం, మినప్పప్పును ఉపయోగించి సాధారణంగా ఎవరైనా ఇడ్లీలను తయారు చేస్తారు. అయితే పలు ఇతర పదార్థాలను కూడా వీటి తయారీకి ఉపయోగిస్తారు.

### చిరు ధాన్యాలతో అయితే మంచిది..

ఇడ్లీలో గ్లూటెన్ ఉండదు. కొందరికి గ్లూటెన్ సెన్సిటివిటీ ఉంటుంది. అలాంటి ఆహారాలను తింటే పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. కానీ ఇడ్లీల్లో గ్లూటెన్ ఉండని కారణంగా అలాంటి వారు కూడా వీటిని ఎలాంటి భయం లేకుండా తినవచ్చు. జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇడ్లీలు చక్కని ఆహారంగా పరిగణించబడతాయి. ఇవి తేలిగ్గా జీర్ణం అవడమే కాదు, జీర్ణ సమస్యలు లేకుండా చేస్తాయి. ఇతర అల్పాహారాలతో పోలిస్తే ఇడ్లీల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. అయితే బియ్యం పిండితోకాకుండా చిరుధాన్యాలతో ఇడ్లీలను తయారు చేసి తింటే ఇంకా ఎక్కువ పోషకాలను పొందవచ్చు. అనేక బి విటమిన్లు లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా రక్షిస్తాయి. ఇడ్లీలలో మన జీర్ణ వ్యవస్థకు మంచి చేసే బ్యాక్టీరియా ఉంటుంది. కనుక ఇడ్లీలను ప్రో బయోటిక్ ఆహారంగా చెబుతారు. అందువల్ల ఇడ్లీలను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణ సమస్యలు లేకుండా చూస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

### డయాబెటిస్ ఉంటే..?

ఒక ఇడ్లీని తింటే సుమారుగా 40 నుంచి 50 క్యాలరీలు లభిస్తాయి. కొవ్వు అసలే ఉండదు. కనుకు బరువు తగ్గాలని చూస్తున్నవారికి, బరువు నియంత్రణలో ఉండాలని అనుకునేవారికి ఇడ్లీలు చక్కని ఆహారంగా పనిచేస్తాయి. ఇడ్లీల గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. అయితే బియ్యం పిండి కాకుండా మిల్లెట్స్‌తో ఇడ్లీలను తయారు చేసి తింటే డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. అయితే ఇడ్లీలు ఆరోగ్యకరమే అయినప్పటికీ ప్రస్తుతం రెడీమేడ్ పిండి మార్కెట్‌లో లభిస్తుంది. దాని తయారీలో ఏయే పదార్థాలను ఉపయోగిస్తారో తెలియదు. కనుక అలాంటి పిండిని వాడకూడదు. ఇంట్లో సహజసిద్ధంగా తయారు చేసుకున్న పిండి అయితేనే మంచిది. ఇడ్లీలకు వాడే పిండి పులిసి ఉంటుంది. కనుక కొందరికి ఇడ్లీలను తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఇడ్లీలను తినకూడదు.

# యాపిల్ సైడర్ వెనిగర్ గురించి మీకు తెలుసా..?

## రోజూ దీన్ని ఇలా తాగితే అనేక లాభాలు..!



సాధారణంగా చాలా మందికి వెనిగర్ గురించి తెలిసే ఉంటుంది. దీన్ని వంటల్లో ఎక్కువగా వేస్తుంటారు. బేకరీ పదార్థాల తయారీలో వెనిగర్‌ను అధికంగా వాడుతారు. సాధారణ వెనిగర్ అయితే మనకు ఆరోగ్య ప్రయోజనాలు కలగవు. కానీ యాపిల్ సైడర్ వెనిగర్ అయితే ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. యాపిల్ పండ్లను పులియబెట్టి యాపిల్ సైడర్ వెనిగర్‌ను తయారు చేస్తారు. ఇది అనేక పోషకాలను, ఔషధ విలువలను కలిగి ఉంటుంది. మనకు అనేక లాభాలను అందిస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌లో అసిటిక్ యాసిడ్ ప్రధాన సమ్మేళనంగా ఉంటుంది. ఇది మనకు ఆరోగ్య ప్రయోజనాలను కలగజేస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను రోజూ తీసుకోడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు.

### డయాబెటిస్ ఉన్నవారికి..

షుగర్ ఉన్నవారికి యాపిల్ సైడర్ వెనిగర్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తీసుకుంటే శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అధికంగా బరువు ఉన్నవారు కూడా దీన్ని తీసుకుంటే మేలు జరుగుతుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. శరీరంలోని కొవ్వు కరిగేలా చేస్తుంది. కనుక బరువు తగ్గాలని చూస్తున్నవారు రోజూ దీన్ని తాగుతుంటే ఉపయోగం ఉంటుంది.

### కొలెస్ట్రాల్ లెవల్స్‌కు..

యాపిల్ సైడర్ వెనిగర్‌ను రోజూ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. యాపిల్ సైడర్ వెనిగర్‌లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే బ్యాక్టీరియా, వైరస్‌లను నాశనం చేస్తాయి. రోగకారక క్రిములను నిర్మూలిస్తాయి. దీంతో ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రోగాలు రాకుండా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్ అంటే పులిసిన ఆహారం. కనుక ఇది జీర్ణ వ్యవస్థకు మేలు చేస్తుంది. ఇది ప్రో బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ సమస్యలు రాకుండా ఉంటాయి.

### ఎలా తాగాలి..?

యాపిల్ సైడర్ వెనిగర్ లో ఆమ్లత్వం అధికంగా ఉంటుంది. కనుక దీన్ని నేరుగా తాగకూడదు. నీటితో కలిపి తాగాల్సి ఉంటుంది. దంతాలకు ఇది తగలకుండా తాగాల్సి ఉంటుంది. లేదంటే దంతాలపై ఉండే ఎనామిల్ పొర దెబ్బ తినే అవకాశాలు ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్‌ను నేరుగా తాగితే ఆహార నాళంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీంతో జీర్ణ సమస్యలు వస్తాయి. కనుక కచ్చితంగా నీటితో కలిపి తీసుకోవాల్సి ఉంటుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను రోజుకు 15 నుంచి 30 ఎంఎల్ మోతాదులో తీసుకోవచ్చు. దీన్ని ఒక గ్లాస్ నీటిలో కలిపి తాగాల్సి ఉంటుంది. యాపిల్ సైడర్ వెనిగర్‌ను ఉదయం అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాల్సి ఉంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ రోజంతా నియంత్రణలో ఉంటాయి. దంతాలకు తగలకుండా తాగాలంటే స్ట్రాను ఉపయోగించవచ్చు. యాపిల్ సైడర్ వెనిగర్‌ను నెమ్మదిగా తాగాలి. ఒకేసారి తాగేయకూడదు. ఇలా యాపిల్ సైడర్ వెనిగర్‌ను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# తర్బూజా పండ్లను కేవలం వేసవిలోనే కాదు

## ఈ సీజన్‌లోనూ తినాల్సిందే.. ఎందుకంటే..?



వేసవి కాలంలో సహజంగానే అందరూ శరీరాన్ని చల్లబరుచుకునే ఆహారాలను తింటారు. పానీయాలను సేవిస్తుంటారు. శరీరాన్ని చల్ల బరిచే పండ్లలో తర్బూజాలు కూడా ఒకటి. వీటిని ముక్కలుగా కట్ చేసి వాటిపై కాస్త చక్కెర లేదా తేనె వేసి తినవచ్చు. లేదా తర్బూజాలతో జ్యూస్ తయారు చేసి తాగవచ్చు. అయితే అందరూ తర్బూజాలను కేవలం వేసవిలో మాత్రమే తింటారు. కానీ వాస్తవానికి వీటిని ఏ సీజన్‌లో అయినా సరే తినవచ్చు. ముఖ్యంగా ఉష్ణోగ్రత లేదా తేమ అధికంగా ఉన్నప్పుడు, ఉక్కపోత ఉన్న సమయంలో ఈ పండ్లను తింటే ఎంతో ఉపయోగం ఉంటుంది. తర్బూజాలపై చక్కెర కాకుండా తేనె వేసి తింటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు తేనె, చక్కెర వేయకుండా నేరుగా ఈ పండ్లను తినాలి. ఇలా తర్బూజాలను ఏ సీజన్‌లో తిన్నా సరే లాభాలను పొందవచ్చు.

### జ్వరం తగ్గుతుంది..

తర్బూజా పండ్లలో 90 శాతం నీరే ఉంటుంది. కనుక ఈ పండ్లను తింటే శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. వేడి వాతావరణం ఉన్నప్పుడు ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. శరీరంలోని ద్రవాలు బయటకు వెళ్లకుండా ఉంటాయి. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. జీవక్రియలు సక్రమంగా నిర్వర్తించబడతాయి. శరీర మెటబాలిజం పెరుగుతుంది. ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా జ్వరం వచ్చిన వారు ఈ పండ్లను తింటే త్వరగా కోలుకుంటారు. శరీరం చల్లగా మారుతుంది. తర్బూజా పండ్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. విటమిన్ ఎ వల్ల కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. కంటి చూపు మెరుగు పడుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలను తగ్గించుకోవచ్చు. వృద్ధాప్యంలో ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

### రోగ నిరోధక శక్తికి..

తర్బూజా పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. విటమిన్ సి వల్ల తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. తర్బూజా పండ్లను ఈ సీజన్‌లో తినడం వల్ల సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలను తగ్గించుకోవచ్చు. జ్వరం నుంచి కూడా కోలుకుంటారు. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేసేందుకు సహాయం చేస్తాయి. కొల్లాజెన్ అనేది ఒక ప్రోటీన్. ఇది చర్మ సంరక్షణకు సహాయం చేస్తుంది. చర్మం తన సాగే గుణాన్ని పొందేలా చేస్తుంది. దీని వల్ల చర్మం మృదువుగా మారి తేమగా ఉంటుంది. కాంతివంతంగా కనిపిస్తుంది. యవ్వనంగా మారుతారు. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి.

### మలబద్దకం తగ్గేందుకు..

తర్బూజా పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ముఖ్యంగా ఈ సీజన్‌లో చాలా మంది కలుషిత ఆహారం లేదా నీరు తీసుకోవడం వల్ల ఫుడ్ పాయిజన్ బారిన పడుతుంటారు. కానీ తర్బూజా పండ్లను తింటే ఈ సమస్య తగ్గుతుంది. తర్బూజాలలో పొటాషియం అధికంగా ఉండడం వల్ల ఇది బీపీని తగ్గించడంలో సహాయం చేస్తుంది. పొటాషియం వల్ల శరీరంలో సోడియం స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అలాగే కిడ్నీలపై పడే భారం తగ్గుతుంది. కిడ్నీ సమస్యలు రాకుండా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు రోజూ ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది. వీటిని తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది కనుక కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా తర్బూజా పండ్లను ఏ సీజన్‌లో తిన్నా సరే అనేక లాభాలను పొందవచ్చు.

# వెల్లుల్లిని తేనెలో కలిపి తింటే ఏమవుతుందో తెలుసా?



ఇటీవలి కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఖరీదైన మాత్రలు వేసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. కానీ, వ్యాధుల నుండి ఉపశమనం పొందడానికి మీరు ఆయుర్వేద సలహాలను సరిగ్గా పాటిస్తే అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే.. వెల్లుల్లి, తేనె మిశ్రమం ఎలాంటి ఆరోగ్య సమస్యలకు ప్రయోజనకరంగా ఉంటుంది? ఈ మిశ్రమం ఎందుకు మంచిది? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

### రోగనిరోధక శక్తిని పెంచుతుంది:

వెల్లుల్లి, తేనె రెండింటిలోనూ యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రతిరోజూ ఉదయం వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫలితంగా జలుబు, గొంతు నొప్పి, తరచుగా వచ్చే జ్వరాలు వంటి సమస్యలు దూరమవుతాయి.

### జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది:

వెల్లుల్లి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో కూడా సహాయపడుతుంది. అంతే కాకుండా గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. తేనెలో ఉండే మంచి బ్యాక్టీరియా కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. అలాగే, సైనస్ సమస్యలను కూడా తగ్గిస్తుంది. దీనితో పాటు, తేనె గొంతు నొప్పి నుండి ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుంది.

### గుండె ఆరోగ్యానికి మంచిది:

వెల్లుల్లి గుండెకు చాలా మేలు చేస్తుంది. ఇది కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇది రక్తాన్ని పలుచబరిచి రక్తపోటును నిర్వహించడానికి సహాయపడుతుంది.

శక్తిని అందిస్తుంది:

తేనె తక్షణ శక్తిని ఇస్తుంది. వెల్లుల్లి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడంలో సహాయపడుతుంది. ఈ రెండింటిలోనూ ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. అవి వృద్ధాప్య ప్రక్రియను కూడా నెమ్మదిస్తాయి. గోరువెచ్చని నీటితో కలిపి తీసుకుంటే, ఇది జీవక్రియను పెంచుతుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

### ఎలా తినాలి?

తాజా వెల్లుల్లి రెబ్బలను తొక్క తీసి శుభ్రం చేసి, శుభ్రమైన గాజు కూజాలో ఉంచండి. వెల్లుల్లి రెబ్బలు పూర్తిగా మునిగిపోయేలా వాటిపై తగినంత తేనె పోయాలి. కూజాను మూసివేసి 7 నుండి 10 రోజులు అలాగే ఉంచండి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలను నమలండి. అయితే, దీనిని పిల్లలు లేదా మధుమేహం ఉన్నవారు తీసుకోకూడదు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 9 సెప్టెంబర్ 2025 కరీంనగర్


# ఆసియా కప్ 2025 టోర్నీకి అంతా సిద్ధం

## యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్







గత రెండు నెలలుగా ధనాధన్ బ్యాటింగ్ కోసం వేచి చూస్తున్న అభిమానుల నిరీక్షణకు తెరపడే సమయం ఆసన్నమైంది. ఐపీఎల్ 2025 సీజన్ ముగింపుతో మూగబోయిన బ్యాట్లు.. ఇక సిక్సర్లు, బౌండరీల మోతతో దద్దరిల్లనున్నాయి. అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్న ఆసియా కప్ 2025 టోర్నీకి మంగళవారం తెరలేవనుంది.యూఏఈ వేదికగా టీ20 ఫార్మాట్‌లో జరిగే ఈ టోర్నీ కోసం ఆసియా క్రికెట్ దేశాలు సిద్ధమయ్యాయి. ఆతిథ్య యూఏఈతో పాటు భారత్, పాకిస్థాన్, ఒమన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్‌లు బరిలోకి దిగుతున్నాయి. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌లన్నీ రాత్రి 8 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఈ నెల ఆసాంతం జరగనున్న ఈ టోర్నీ అభిమానులకు కావాల్సిన అసలు సిసలు మజా అందివ్వనుంది. అఫ్గానిస్థాన్, హాంగ్ కాంగ్ మధ్య అబుదాబి వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే ఇరు జట్లు యూఏఈకి చేరుకున్నాయి. అఫ్గానిస్థాన్ ఇక్కడ ట్రై సిరీస్ కూడా ఆడింది. ఫైనల్లో పాకిస్థాన్ చేతిలో ఓడినా.. లీగ్ దశలో ఆ జట్టును ఓడించింది. భారత్ తర్వాత పటిష్టంగా కనిపిస్తోంది. ఆసియాలో భారత్ తర్వాత తామే అత్యంత పటిష్టమైన జట్టుగా నిరూపించుకునేందుకు ఈ టోర్నీని ఉపయోగించుకోవాలని అఫ్గాన్ భావిస్తోంది. హాంగ్ కాంగ్‌తో పోరులో అఫ్గాన్ హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది. అద్భుతం జరిగితే తప్పా ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ సునాయస విజయాన్నందుకుంటుంది. మరోవైపు హాంగ్ కాంగ్ మూడో సారి ఆసియా కప్ బరిలోకి దిగుతోంది. కానీ అఫ్గాన్‌కు పోటీనిచ్చే సామర్థ్యం అయితే హాంగ్ కాంగ్‌కు లేదు.

**అఫ్గానిస్థాన్ జట్టు:**
రషీద్ ఖాన్ (కెప్టెన్), రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, దర్వీష్ రసూలి, సెదిఖుల్లా అటల్, అజ్మతుల్లా ఒమర్‌జాయ్, కరీం జనత్, మహ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, షరాఫుద్దీన్ అష్రఫ్, మహ్మద్ ఇషాక్, ముజీబ్ ఉర్ రెహమాన్, అల్లా ఘజన్‌ఫర్, నూర్ అహ్మద్, ఫరీద్ మాలిక్, నవీన్-ఉల్-హక్, ఫజల్హక్ ఫరూఖీ.

**హాంగ్ కాంగ్ జట్టు:**
యాసిమ్ ముర్తాజా (కెప్టెన్), బాబర్ హయాత్, జీషాన్ అలీ, నియాజకత్ ఖాన్ మహ్మద్, నస్రుల్లా రాణా, మార్టిన్ కోయెట్జీ, అన్షుమాన్ రథ్, కల్హాన్ మార్క్ చల్లు, ఆయుష్ ఆశిష్ శుక్లా, మహ్మద్ ఐజాజ్ ఖాన్, అతీక్ ఉల్ రెహ్మాన్ ఇక్బాల్, కించిత్ షా, ఆదిల్ మెహమూద్, హరూన్ మహ్మద్ అర్షద్, అలీ హసన్, షాహిద్ వాసిఫ్, ఘజాన్‌ఫర్ మహ్మద్, మహ్మద్ వహీద్, అనాస్ ఖాన్.

## టీమిండియాకు షాకింగ్ ఓటమి ఇచ్చేందుకు

# తొడకొట్టిన పసికూన?

ఆసియా కప్ 2025లో మరోట్రోఫీ గెలిచేందుకు భారత జట్టు సిద్ధంగా ఉంది. టోర్నమెంట్ మంగళవారం (సెప్టెంబర్ 9) ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఒక రోజు అంటే బుధవారం నాడు భారత జట్టు తన మొదటి మ్యాచ్‌ను యూఏఈ తో ఆడనుంది. 14వ తేదీన, పాకిస్తాన్ తో, 19వ తేదీన ఒమన్ తో తలపడనుంది. టోర్నమెంట్‌లో ట్రోఫీని గెలుచుకునేందుకు భారత జట్టు ఓ బలమైన పోటీదారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కాగితంపై మిగతా జట్లు జట్లు బలహీనంగా కనిపిస్తున్నాయి. కానీ క్రికెట్‌లో ఎప్పుడైనా అపజయాలు జరగవచ్చు. ముఖ్యంగా దిగ్గజ జట్లకు కూడా ఊహించని షాక్ తగలవచ్చు. ఇప్పటికే ఇలాంటి ఓటముల బారిన పడిన జట్లు కూడా ఉన్నాయి. ఓమన్ ఆల్ రౌండర్ సుఫియాన్ మహమూద్ తన జట్టు ఆసియా కప్‌లో కొన్ని ఆటుపోట్లను సృష్టించగలదని నమ్ముతున్నాడు. ఆసియా కప్‌లో తొలిసారి పాల్గొంటున్న ఓమన్ జట్టు సెప్టెంబర్ 12న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్థాన్‌తో తన తొలి మ్యాచ్ ఆడనుంది. ఓమన్ సెప్టెంబర్ 15న యూఏఈతో, సెప్టెంబర్ 20న భారత్‌తో తలపడనుంది. మహమూద్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తన జట్టు ప్రత్యర్థులకు సమస్యలు సృష్టించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. “ఇలాంటి టోర్నమెంట్‌లో ఆడుతున్నప్పుడు, నిర్భయంగా ఉండాలి. ఎందుకంటే కోల్పోవడానికి ఏమీ లేదు. మీ ప్రతిభను ప్రదర్శించడానికి, మీరు భయాన్ని అధిగమించాలి. మనం ప్రస్తుతం ఆడుతున్నట్లుగా, మంచి క్రికెట్ ఆడటం కొనసాగిస్తే, మనం నిరాశను కూడా ఎదుర్కోగలమని నేను నమ్ముతున్నాను. ఇది ఒక పెద్ద ప్రకటనలా అనిపించవచ్చు, కానీ ఈ టోర్నమెంట్‌లో మేం బలమైన ప్రభావాన్ని చూపగలమని నాకు పూర్తిగా నమ్మకం ఉంది” అని ఆయన అన్నారు. గత సంవత్సరం టీ20 ప్రపంచ కప్ తర్వాత ఓమన్ క్రికెట్ బోర్డుతో కాంట్రాక్ట్ వివాదాల కారణంగా వారి మొదటి ఎంపిక ఆటగాళ్లలో ఎక్కువ మంది అందుబాటులో లేరు. కాబట్టి, ఆసియా కప్‌లో ఓమన్ రెండవ శ్రేణి జట్టును కలిగి ఉంటుంది. ఈ టోర్నమెంట్ వారికి చాలా ముఖ్యమైనదని, ముఖ్యంగా భారత్, పాకిస్తాన్ వంటి భారీ జట్లతో మ్యాచ్‌లు ఆడాలని మహమూద్ నొక్కి చెప్పుకొచ్చాడు. ఆసియా కప్ గురించి ఓమన్ కెప్టెన్ జితేంద్ర సింగ్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశాడు. ఇది తనకు భారతదేశంలోని కొంతమంది అత్యుత్తమ స్టార్లతో సంభాషించే అవకాశాన్ని ఇస్తుంది. గత సంవత్సరం పురుషుల ఎమర్జింగ్ ఆసియా కప్‌లో అభిషేక్ శర్మతో ఆడాడు. శుభ్‌మాన్ గిల్, సూర్యకుమార్ యాదవ్, అభిషేక్‌లను మళ్ళీ కలవడానికి అతను చాలా ఉత్సాహంగా ఉన్నాడు. ఈ ఆటగాళ్లతో సంభాషించాలని, వారి మనస్తత్వాన్ని అర్థం చేసుకోవాలని, వారు తమ ప్రణాళికలను ఎలా సిద్ధం చేస్తారో, అమలు చేస్తారో తెలుసుకోవాలని కోరుకుంటున్నానని జితేంద్ర సింగ్ అన్నాడు.



## 2025 యూఎస్ ఓపెన్

# విజేతగా అల్కరాజ్

**రూ.44 కోట్ల ప్రైజ్? మనీ సొంతం**

**రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్ సొంతం**

**జానిక్ సిన్నర్‌ను మట్టికరిపించిన అల్కరాజ్**

యూఎస్ ఓపెన్ 2025 టైటిల్‌ను గెలుచుకున్న స్పెయిన్ కుర్రాడు కార్లోస్ అల్కరాస్, ట్రోఫీతో పాటు భారీ ప్రైజ్ మనీ సొంతం చేసుకున్నాడు. 6-2, 3-6, 6-1, 6-4తో జానిక్ సిన్నర్‌ను ఓడించి తన కెరీర్‌లో రెండోసారి యుఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఇది అతడి ఆరో గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. న్యూయార్క్‌లోని గ్రాండ్ స్లామ్ విక్టరీ సెప్టెంబర్ 2023 తర్వాత మొదటిసారిగా కార్లోస్ అల్కరాస్?ను నెంబర్ 1 ర్యాంకింగ్ స్థానానికి తిరిగి తీసుకువచ్చింది. 22 ఏళ్ల కార్లోస్ అల్కరాస్, ఓపెన్ ఎరాలో అత్యధిక సార్లు పురుషుల సింగిల్స్ ఛాంపియన్లను గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో ఓడించిన అతి పిన్న వయస్సు ఆటగాడిగా నిలిచాడు. 2011లో నోవాక్ జోకోవిచ్ తర్వాత ఘనత సాధించిన మొదటి ఆటగాడుగా నిలిచాడు. ఇప్పుడు యుఎస్ ఓపెన్ ట్రోఫీతో పాటు ఏకంగా రూ.44 కోట్లు ఖాతాలో వేసుకున్నాడు. రన్నరప్ గా నిలిచిన సినర్ రూ.22 కోట్లు దక్కించుకున్నాడు. రెండోసారి యూఎస్ ఓపెన్ ఛాంపియన్‌గా నిలిచిన అల్కరాస్?కు గతంలో కంటే 39 శాతం ఎక్కువ ప్రైజ్ మనీ లభించింది. అయి-ంతే, ప్రైజ్ మనీలో ఇంత పెరుగుదల ఎందుకు? అల్కరాస్?కు అంత ఎక్కువ డబ్బు ఎందుకు వచ్చింది?అయితే ప్రైజ్? మనీ పెరుగుదలకు కారణం టోర్నమెంట్ ప్రారంభానికి ముందే ప్రైజ్ మనీని పెంచడం. గత సంవత్సరం వరకు యూఎస్ ఓపెన్‌లో విజేతకు 3.6 మిలియన్ డాలర్లు (సుమారు 31.74 కోట్ల రూపాయలు) లభించేవి. కానీ 2025లో ఈ ప్రైజ్ మనీని 39 శాతం పెంచి 5 మిలియన్ డాలర్లు (సుమారు 44 కోట్ల రూపాయలు) చేశారు. అల్కరాస్?కు ఈ భారీ మొత్తమే లభించింది. రన్నరప్ అయిన యానిక్ సిన్నర్‌కు దానిలో సగం అంటే, సుమారు 22 కోట్ల రూపాయలు లభించాయి. విజయం అనంతరం అల్కరాస్ మాట్లాడుతూ %-% 'నేను ఇప్పుడు నా కుటుంబం కంటే సిన్నర్‌ను ఎక్కువగా చూస్తున్నాను. అతనితో కోర్ట్, లాకర్‌రూమ్ షేర్ చేసుకోవడం గర్వంగా ఉంది' అని నవ్వుతూ అన్నాడు. తన శిష్యుడు అద్భుతంగా ఆడాడని కోచ్ జువాన్ కార్లోస్ ఫెర్రెరో ప్రశంసించగా, అల్కరాజ్ కూడా 'నేను పర్ఫెక్ట్‌గా ఆడాను. సిన్నర్‌ను ఓడించాలంటే ఇలాగే ఆడాలి' అని వ్యాఖ్యానించాడు.సిన్నర్ మాత్రం 'అతను నన్ను మించిపోయాడు. నేను చేయగలిగినంత చేశాను కానీ అతను కీలక సమయాల్లో తన స్థాయిని పెంచుకున్నాడు' అని అన్నాడు.అల్కరాజన్ ప్రతి అద్భుత షాట్‌కి ప్రేక్షకులు స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఒక అద్భుత వాలీ తర్వాత అల్కరాజ్ కూడా స్వయంగా 'వావ్!' అంటూ చిరునవ్వు చిందించాడు. మరోసారి చేసిన ఓవర్‌హెడ్ స్మాష్ స్టేడియంలో హోరెత్తించింది. సిన్నర్ మాత్రం అసహనం వ్యక్తం చేస్తూ రాకెట్‌ను నేలపైకి విసరడం, నిరాశ చూపించడం కనిపించింది. మొత్తంగా, గత రెండు సీజన్లలో సిన్నర్ ఇతర ఆటగాళ్లపై 109-4 రికార్డు ఉన్నా, అల్కరాజ్‌పై మాత్రం 1-7 వెనుకబడి ఉన్నాడు. వింబుల్డన్‌లో ఓడిన తర్వాత, యూఎస్ ఓపెన్‌లో గెలిచి 'నా కెరీర్‌లోనే అత్యుత్తమ టోర్నమెంట్ ఇది' అని అల్కరాస్ ఆనందం వ్యక్తం చేశాడు.

## ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్...

# నామినీగా మహ్మద్ సిరాజ్




ఐసీసీ తాజాగా ఆగస్టు నెలకు గాను ప్లేయర్ ఆఫ్ ది మంత్ నామినీలను ప్రకటించింది. ఈ జాబితాలో భారత్ తరఫున పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు చోటు దక్కింది. ఇంగ్లండ్‌తో ఓవల్ స్టేడియం వేదికగా జరిగిన చివరి టెస్టు మ్యాచ్‌లో సిరాజ్ అత్యుత్తమ ప్రదర్శన చేసిన విషయం తెలిసిందే. సిరాజ్‌తోపాటు ఈసారి నామినేట్ అయిన మ్యాట్ హెన్రీ, జేడెన్ ఫాస్ట్ కూడా ఫాస్ట్ బౌలర్స్ కావడం ఆసక్తి రేపుతోంది. ఇక సిరాజ్ గత నెలలో కేవలం ఒక్క మ్యాచ్ మాత్రమే ఆడిన విషయం తెలిసిందే. కానీ ఈ ఒక్క గేమ్ తోనే అతడు ఐసీసీ దృష్టిలో పడ్డాడు. ఇంగ్లండ్‌తో జరిగిన చివరి టెస్టు మ్యాచ్‌లో అతడు 21.11 సగటుతో తొమ్మిది వికెట్లు రాబట్టాడు. ఆ మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా లేని లోటును భర్తీ చేస్తూ బౌలింగ్ విభాగంలో జట్టుకు కీలకంగా నిలిచాడు. రెండు ఇన్నింగ్స్‌లో మొత్తం 46 ఓవర్లు వేసిన అతడు తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లను రాబట్టాడు.

ఇక గత నెలలో జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టు మ్యాచుల సిరీస్‌లో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మాట్ హెన్రీ 9.12 సగటుతో ఏకంగా 16 వికెట్లు రాబట్టాడు. రెండు పర్యాయాలు ఐదు వికెట్లు చొప్పున తీసి ప్రత్యర్థిపై పూర్తి ఆధిపత్యం కనబరిచాడు. ఈ మ్యాచుల్లో తన సత్తా చాటి.. న్యూజిలాండ్‌కు సిరీస్ దక్కడంలో కీలకపాత్ర పోషించాడు. ఇక పాకిస్థాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో వెస్టిండీస్ బౌలర్ జెయిడెన్ సీల్స్ జట్టును విజయ తీరాలకు చేర్చాడు. 4.1 ఎకానమీ రేటుతో 10 వికెట్లు రాబట్టి పాక్ పతనానికి బాటలు వేశాడు. మూడో వన్డేలో ఏకంగా ఆరు వికెట్ల తీసి వెస్టిండీస్‌కు సిరీస్ సొంతమయ్యేలా కీలకపాత్ర పోషించాడు.

# సిరీస్ గెలిచామనే ఉదాసీనతే తమ ఘోర ఓటమికి కారణం

**సౌతాఫ్రికా హెడ్ కోచ్ శుక్రి కాన్రాడ్ ఆవేదన**

వన్డే క్రికెట్ చరిత్రలోనే సౌతాఫ్రికా అత్యంత ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. 54 ఏళ్ల వన్డే క్రికెట్ చరిత్రలోనే అత్యంత దారుణంగా ఓడిన జట్టుగా సౌతాఫ్రికా చెత్త రికార్డును నమోదు చేసింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో ఆదివారం జరిగిన ఆఖరి వన్డేలో సౌతాఫ్రికా 342 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. వన్డేల్లో పరుగుల పరంగా ఇంత భారీ తేడాతో ఓడిన జట్టు సౌతాఫ్రికా మాత్రమే. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ సిరీస్‌ను సౌతాఫ్రికా 2-1తో కైవసం చేసుకుంది. తొలి రెండు మ్యాచ్‌ల్లో అసాధారణ ప్రదర్శనతో విజయాన్నందుకొని ఇంగ్లండ్ గడ్డపై 27 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్ గెలుచుకుంది. అలాంటి ఆఖరి వన్డేలో 72 పరుగులకే ఆలౌటైంది.ఈ పరాజయంపై సౌతాఫ్రికా హెడ్ కోచ్ శుక్రి కాన్రాడ్ ఆవేదన వ్యక్తం చేశాడు. తొలి రెండు వన్డేల్లో గెలిచి ఆఖరి మ్యాచ్‌లో ఘోర పరాజయాన్ని ఎదుర్కోవడం అత్యంత దారుణమని అసహనం వ్యక్తం చేశాడు. సిరీస్ గెలిచామనే ఉదాసీనతే తమ ఘోర ఓటమికి కారణమని చెప్పుకొచ్చాడు.'ఈ ఘోర పరాజయానికి ఎలాంటి సాకులు లేవు. ఈ రోజు మేము బాగా ఆడలేదు. ఇంగ్లండ్ వంటి టాప్ టీమ్‌తో ఆడేటప్పుడు సరిగ్గా ఆడకపోతే మన బలహీనతలు బయటపడుతాయి. ఆస్ట్రేలియాలో కూడా ఇలాగే జరిగింది. అక్కడ కూడా సిరీస్‌ను 2-0తో గెచుకున్న తర్వాత ఆఖరి వన్డేలో 400 పరుగులకు పైగా సమర్పించుకున్నాం. ఇలాంటి మ్యాచ్‌ల్లో మేము పేలవ ప్రదర్శన చేస్తున్నాం. ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదు. ఈ ఓటమి కొంచెం ఇబ్బందికరంగానే ఉంది. బహుశా మా ఆగాళ్లు సిరీస్ గెలిచామనే ఉదాసీనతో ఆడినట్లున్నారు. ఫీల్డింగ్ కూడా మా స్థాయికి తగ్గట్లు లేదు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే టీ20 సిరీస్‌పై ఫోకస్ పెట్టాం. టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహకాలను ఈ సిరీస్ నుంచి ప్రారంభిస్తాం. ఈ వన్డే సిరీస్‌లో ఘోర పరాజయం ఎదురైనా.. మాకు అనేక సానుకూలంశాలు ఉన్నాయి. తొలి రెండు మ్యాచ్‌ల్లో అనుభవం లేని ఆటగాళ్లు మెరుగైన ప్రదర్శన చేశారు.'అని శుక్రి కాన్రాడ్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 414 పరుగులు చేసింది. జోరూట్(100), జాకోబ్ బెతెల్(110) శతకాలతో రాణించారు. అనంతరం సౌతాఫ్రికా 72 పరుగులకే ఆలౌటైంది. జోఫ్రా ఆర్చర్(4/18), ఆదిల్ రషీద్(31/3) సఫారీ పతనాన్ని శాసించారు. బ్రైడన్ కార్స్(2/33) రెండు వికెట్లు పడగొట్టాడు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
7 కరీంనగర్ మంగళవారం 9 సెప్టెంబర్ 2025

# చిత్ర పరిశ్రమలో ఎవరి స్వార్థం వారిదే

## కిష్కింధపురి హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్



ఇండస్ట్రీలో మన అనుకునే వాళ్లు ఉండరని ఎవరి స్వార్థం వారిదని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'కిష్కింధపురి' ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇండస్ట్రీలో స్నేహితులు లేరని తెలిపారు. నేను ఓపెన్‌గా ఉంటాను. మనసులో ఏదో పెట్టుకొని ఇలా మాట్లాడితే, ఆటిట్యూడ్ చూపిస్తే అభిమానులు పెరుగుతారేమోనని ఎప్పుడూ లెక్కలు వేసుకొని మాట్లాడలేదు. 'భైరవం' కంటే ముందు చాలా తక్కువగా మాట్లాడేవాడిని. ఈ మధ్య ఎక్కువగా మాట్లాడుతున్నాను. ఇండస్ట్రీకి వచ్చినప్పటి నుంచి ఒకేలా ఉన్నాను. మనసులో ఏదైనా ఉంటే నిద్రరాదు.. ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. అందుకే ఓపెన్‌గా ఉంటా. నేను ఎవరి విషయంలోనైనా బాధపడితే వాళ్లకు మొహం మీదే చెప్పేస్తానని ఒప్పుకున్నారు. ఇండస్ట్రీలో ఎవరి స్వార్థం వాళ్లకు ఉంటుంది. మన అనే వాళ్లు ఎవరూ ఉండరు. ఇదొక సముద్రం లాంటిది. లోతు ఎంత అనేది దీనిలో దిగిన వాళ్లకు మాత్రమే తెలుస్తుంది. ఇండస్ట్రీలో కూడా ఫ్రెండ్స్ ఉండి ఉండొచ్చు.. కానీ, బయట ఉన్నంత స్వచ్ఛంగా ఇక్కడ ఉ ఒడరు. మనతో బాగుంటారు.. మనం పక్కకి వెళ్లగానే మన గురించి మరోలా మాట్లాడతారు. నేనెప్పుడూ ఎవరి గురించి తప్పుగా మాట్లాడను. చిన్నప్పటి నుంచి అంతే. గాసిప్స్ కూడా విననని అన్నారు. ప్రేక్షకులు థియేటర్‌కి రావడం లేదనేది చాలా మంది చెబుతున్న మాట. కానీ, మంచి సినిమా అయితే కచ్చితంగా వస్తారని నేనెప్పుడూ నమ్ముతా. ఓ మంచి కథతోనే మా 'కిష్కింధపురి' తెరకెక్కింది. ఆద్యంతం ఈ చిత్రం థ్రిల్‌ని పంచుతుంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి అద్భుతమైన కథని రాసుకుని తెరపైకి తీసుకొచ్చారు. థియేటర్లో ఫోన్ చూసుకునే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా ఈ సినిమా థ్రిల్‌ని పంచుతుంది. సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్ ఈ సినిమాకి చాలా ముఖ్యం అన్నారు బెల్లంకొండ సాయిశ్రీనివాస్.



# అందాల దిశాను చూపిస్తోంది


తెలుగు మూవీ 'లోఫర్'తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ దిశా పటాని. మొదటి సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయింది. అయినా కూడా లక్ కలిసి వచ్చింది. ఎంఎస్ ధోనీ సినిమాలో చిన్న పాత్రలో నటించినప్పటికీ దిశా పటానీకి మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. బాలీవుడ్‌లో మెల్ల మెల్లగా ఆఫర్లు దక్కించుకుంటూ వస్తున్న దిశా పటానీ హీరోయిన్‌గా టాప్ పొజీషన్‌లో నిలిచింది. తెలుగులో మళ్లీ ఇన్నాళ్లకు కల్కి 2898 ఏడీ సినిమాలో నటించింది. ఆ సినిమా సూపర్ హిట్ కావడంతో టాలీవుడ్‌లో దిశా మరిన్ని సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. దిశా పటానీ హీరోయిన్‌గా కంటే ఎక్కువగా అందాల ఆరబోత ఫోటోల కారణంగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్‌గా దిశా పటానీ బాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ మూడు సినిమాలతో రాబోతుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 61.5 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న దిశా పటానీ ఎప్పుడు ఏ ఫోటో షేర్ చేసినా నిమిషాల్లో లక్షల లైక్స్ రావడం మనం చూస్తూ ఉంటాం. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ దిశా సొంతం అని చాలా సార్లు నిరూపితం అయ్యింది. మరోసారి ఈ ఫోటోలతో దిశా పటానీ తన అందాలను చూపించే ప్రయత్నం చేసింది. ఆకట్టుకునే అందం కారణంగా దిశా పటానీ ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా క్యూట్ ఫోటోలను షేర్ చేసిన దిశా పటానీ మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైట్ ఔట్ ఫిట్‌లో దిశా చాలా అందంగా కనిపిస్తోంది. అందమైన దిశా లుక్‌ని ఆమె లిప్‌స్టిక్ మరింతగా పెంచింది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత చక్కని రూపం ఉన్న ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# మల్లెపూలు గొల్లుమన్నవి

## ఎయిర్‌పోర్టులో నటి నవ్యకు లక్ష జరిమాన

మల్లెపూలు తీసుకెళ్లినందుకు.. ఓ నటికి రూ.1.14 లక్షల జరిమానా విధించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఓ ఈవెంట్‌కు హాజరయ్యేందుకు మలయాళ నటి నవ్య నాయర్ ఆస్ట్రేలియా వెళ్లారు. ఆ సమయంలో తన బ్యాగులో నవ్య మల్లెపూలను తీసుకెళ్లారు. మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టులో వాటిని గుర్తించిన సిబ్బంది అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడి అధికారులు ఆమెకు రూ.1.14లక్షల జరిమానా వేశారు. ప్రపంచంలోని అత్యంత కఠినమైన బయోసెక్యూరిటీ- చట్టాలు ఉన్న విమానాశ్రయాల్లో ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టు ఒకటి. ప్రయాణికులు పండ్లు, విత్తనాలు, పూలను తీసుకువెళ్లడం అక్కడ నిషిద్ధం. వాటివల్ల ప్రయాణికులకు వివిధ రకాల వ్యాధులు, తెగుళ్లు సులభంగా వ్యాపించే అవకాశం ఉండడంతో ఈ నిబంధన పెట్టారు. నవ్య మెల్‌బోర్న్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం అక్కడి కస్టమ్స్ అధికారులు ఆమె బ్యాగ్‌లో మల్లెపూలును తీసుకువచ్చినందుకు జరిమానా విధించడంతో నటి లక్ష రూపాయలు చెల్లించింది. అనంతరం మెల్‌బోర్న్‌లో జరిగిన ఓనం కార్యక్రమంలో నటి నవ్య తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పడంతో ఈ విషయం బయటకు వచ్చింది. తాను తీసుకువచ్చిన పూలు లక్ష రూపాయలు ఖరీదైనవని జరిమానా విధించేవరకు తనకు తెలియదని చమత్కరించింది.






# చెట్టు కింద చదువు నేర్పిన శ్రీ లీల!

శ్రీ లీల.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. కన్నడ బ్యూటీ అయినప్పటికీ తెలుగులో సత్తా చాటుతూ దూసుకుపోతోంది. 'పెళ్లి సంద%ణ%' సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. రవితేజ హీరోగా నటించిన 'ధమాకా' సినిమాతో ఓవర్ నైట్ లోనే భారీ పాపులారిటీ అందుకుంది.. ఆ తర్వాత పలు చిత్రాలలో నటించిన ఈమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. మధ్యలో భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి చిత్రాలు చేసి.. మోస్తారుగా విజయాన్ని అందుకుంది.ప్రస్తుతం తెలుగులో రవితేజతో మరొకసారి మాస్ జాతర అనే సినిమాలో చేస్తున్న ఈమె.. ఇటు పవన్ కళ్యాణ్, హరీష్ శంకర్ కాంబినేషన్లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 7న ఆమె సినిమా షూటింగ్లో కూడా భాగమయ్యారు. ఈ విషయాన్ని రాసి ఖన్నా తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించిన విషయం తెలిసిందే. అలాగే మరోవైపు బాలీవుడ్ లో కార్తీక ఆర్యన్ తో ఒక సినిమా చేస్తున్న ఈమె.. అక్కడే మరో ప్రాజెక్టుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అలా తెలుగు, హిందీ భాషలలో సినిమాలు చేస్తూ బిజీగా మారిన ఈమెకు సంబంధించిన ఒక విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. శ్రీ లీల స్వతహాగా డాక్టర్ అనే విషయం అందరికీ తెలిసిందే. ఒకవైపు నటిస్తూ మరొకవైపు ఎంబిబిఎస్ కూడా పూర్తి చేసింది. అంతేకాదు ఇద్దరు పిల్లలను దత్తత తీసుకొని తన మంచి మనసు చాటుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. అలాంటి ఈమె టీచర్ కూడా అని తెలిసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే అది ఇప్పుడు కాదు అని.. విద్యార్థి దశలో ఉన్నప్పుడే చిన్నపిల్లలకు ఇంగ్లీష్ పాఠాలు చెప్పిందని సమాచారం. ఇదే విషయంపై ఆమె మాట్లాడుతూ.." నేను చిన్నప్పుడు బెంగళూరులో ఉండేదాన్ని. కానీ వేసవి సెలవులు వస్తే మాత్రం నా స్వస్థలమైన ఒంగోలుకు వెళ్లేదాన్ని. అక్కడ చిన్నప్పుడు మా తాత నాగేశ్వరరావు నిడమానూరి ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకం ఇచ్చేవారు. అయితే పుస్తకంలో ఉన్న ఇంగ్లీష్ నేర్చుకొని చెట్టు కింద పిల్లల్ని పోగేసుకొని వాళ్లకు ఇంగ్లీష్ పాఠాలు చెబుతూ వారికి చదువు చెప్పాను. అలా నాకు చిన్నప్పుడే ఇంగ్లీష్ పై మంచి పట్టు ఏర్పడింది. ముఖ్యంగా ఈ పట్టు రావడానికి కారణం మా తాత ఇచ్చిన ప్రోత్సాహమే. అది ఎప్పటికీ మరువలేనిది" అంటూ శ్రీ లీల తెలిపింది

Printed, Published and Owned by SHAIK FAREED, and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: SHAIK FAREED. RNI NO : TGTEL/25/A1737 Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
9 సెప్టెంబర్2025


# తెలంగాణ ఉద్యమంలో గజ్వేల్ జర్నలిస్టుల పాత్ర కీలకం





- గజ్వేల్ ప్రెస్ క్లబ్.. పీపుల్స్ క్లబ్
- కేసీఆర్ హయాంలో జర్నలిస్టులకు ఇండ్లు
- రిటైర్డ్ జర్నలిస్టులకు ఈహెచ్ఎస్ పెన్షన్ కల్పించెందుకు కృషి
- గ్రూప్ తగాదాలు లేని సంఘంగా గజ్వేల్ ప్రెస్ క్లబ్ కు ప్రత్యేక గుర్తింపు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు

**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 8 :** గజ్వేల్: గజ్వేల్ ప్రెస్ క్లబ్ పీపుల్స్ ప్రెస్ క్లబ్ అని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆదివారం ప్రజ్ఞాపూర్ లోని ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్ హాల్ లో గజ్వేల్ ప్రెస్ క్లబ్ రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ప్రజలను, అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమంలో కీలకపాత్ర పోషించే విధంగా కృషి చెయ్యడంలో గజ్వేల్ జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని కొనియాడారు. రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమంలో ధూంధాం మెతుకు సీమలో రైతులు ఆత్మహత్యల నివారణపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు. మనం చేసిన మంచి పనులే జీవితంలో శాశ్వతంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టుల కోసం డబుల్ బెడ్ రూం ఇండ్లతో పాటు, గ్రామీణ ప్రాంత విలేకరులకు బస్సు పాసులు అందించారని, జర్నలిస్టుల కోసం వంద కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసినట్లు వివరించారు. రిటైర్డ్ జర్నలిస్టుల కోసం ఈహెచ్ఎస్ ఏర్పాటుకు అసెంబ్లీలో చర్చిస్తామని చెప్పారు.

### ప్రజల భావాలను తెలిపేది విలేకరులే: కె శ్రీనివాస్ రెడ్డి

ప్రజల భావాలను తెలిపేదే విలేకరులని, చట్టాన్ని, రాజ్యాంగాన్ని అమలు పరిచేది న్యాయవ్యవస్థ, పత్రిక వ్యవస్థ అని తెలంగాణ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ ప్రెస్ క్లబ్ రజతోత్సవ వేడుకలను ప్రజ్ఞాపూర్ లో ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో గజ్వేల్ ప్రెస్ క్లబ్ కు ప్రత్యేక పేరు ప్రతిష్ఠలు ఉన్నాయని, గజ్వేల్ జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికితీసి చైతన్యానికి మేలితం చేశారని, ఎన్నో సామాజిక కార్యక్రమాలకు పురుడు పోశారని గుర్తు చేశారు. హైదరాబాదులో జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి సెంట్రల్ జైలుకు పంపితే ఆ సమయంలో జర్నలిస్టుల పక్షాన బషీర్ బాగ్ లో విధులను బహిష్కరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం, అధికారులు దిగివచ్చి సెంట్రల్ జైలు నుండి జర్నలిస్టులను విడుదల చేశారని గుర్తు చేశారు. అలాగే మెదక్ లో జర్నలిస్టు యాదగిరి హత్య చేయగా ఆ కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాటం చేసి అప్పటి సీఎం చంద్రబాబునాయుడు స్పందించారని తెలిపారు. అలాగే బాధిత కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం అందింఛచడం వెనుక ఉమ్మడి మెదక్ జిల్లా జర్నలిస్టుల ఐక్యత ఘనత అన్నారు. జర్నలిస్టులు పావురాలాంటి వారని శాంతి, అభివృద్ధి కోరుకుంటారని తెలిపారు. హైదరాబాదులో గతంలో పనిచేసిన మాజీ సీఎం హయాంలో జర్నలిస్టులకు 150ఎకరాలకు పైగా ఇంటిస్థలాలకోసం భూములు ఇచ్చారని తెలిపారు. కాగా ప్రస్తుతం సమస్యగా మారిందని, సుప్రీం కోర్టు వెళ్లారని చెప్పారు. వ్యవస్థలన్నీ సవరించినప్పుడే న్యాయం జరుగుతుందని తెలిపారు.

### - వారంలో రోజుల్లో సమస్యల పరిష్కారం

వారం రోజులలో రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరగా సంబంధిత శాఖ అధికారులను పిలిపించి వారం రోజులలోపు సమావేశం ఏర్పాటు చేసి జర్నలిస్టుల సమస్యలు వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సమావేశం పూర్తి కాగానే జీవో విడుదల చేసే విధంగా రూపకల్పన చేసుకొని రావాలని సీఎం అధికారులకు అదేశించారని ఆయన తెలిపారు.

### సమాజానికి మంచి చేయాలన్న తాపత్రయం ఉన్న వారే జర్నలిస్టులుగా రావాలి: కొత్త

సమాజానికి ఎంతోకొంత మంచి చేయాలని తపన ఉన్నవారు మాత్రమే జర్నలిజం వృత్తిలోకి రావాలని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు. గతంలో జర్నలిస్టులు అంటే అపార గౌరవం ఉండేదని గ్రామాల్లో ప్రజలకు ఏ సమస్య వచ్చినా జర్నలిస్టుల దృష్టికి తీసుకెళ్తే ఆ సమస్య వేగంగా పరిష్కారమయ్యేదని నమ్మకం ఉండేది కానీ పుట్టగొడుగుల్లా వందల్లో యూట్యూబ్ ఛానల్ సోషల్ మీడియా రావడంతో నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు గౌరవం దక్కడం లేదని సూచించారు మీడియా అకాడమీ ద్వారా విలువల్లేని జర్నలిస్టులను పక్కన పెట్టేందుకు వెనుకాడ వద్దని సూచించారు తాను మెదక్ ఎంపీగా ఉన్న సమయంలో గజ్వేల్ జర్నలిస్టులతో ఎంతో అవినాభావ సంబంధం ఉండేదని జిల్లా అభివృద్ధిలో వారి సహాయ సహకారాలు సలహాలు తీసుకుంటూ ముందుకెళ్లాలని తెలిపారు గతంలో గజ్వేల్ ప్రెస్ క్లబ్ కి మద్యం మహమ్మారిపై ఉద్యమాలు చేసిన ఘన చరిత్ర ఉందని కానీ నేడు పల్లెల్లో డ్రగ్స్ మహమ్మారి పిచ్చి మీరుతోందని కళాశాలలో పాఠశాలల్లో చిన్నారులు డ్రగ్స్ బారిన పడుతున్నారని తెలిపారు గజ్వేల్ జర్నలిస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పై పోరాటం చేయాలని డ్రగ్స్ నిర్మూలించడంలో తన వంతుగా ఏ సహాయాన్ని అయినా చేయడానికి అని ముందుంటానని తెలిపారు.

### అన్ని ప్రెస్ క్లబ్ లకు భిన్నం గజ్వేల్ ప్రెస్ క్లబ్: విరాహత్ అలీ

రాష్ట్రంలో ఎన్నో ప్రెస్ క్లబ్ లు ఉన్న గజ్వేల్ ప్రెస్ క్లబ్ కి ప్రత్యేక గుర్తింపు ఉందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అన్నారు. ప్రత్యక్షంగా ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసి, ప్రజా ఉద్యమంలో భాగస్వామ్యమైన ఏకైక ప్రెస్ క్లబ్ గజ్వేల్ ప్రెస్ క్లబ్ అని అన్నారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు ఘనమైన చరిత్ర ఉందని గజ్వేల్ ప్రెస్ క్లబ్ ను సేద తీరేందుకు ఉపయోగించుకోలేదని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేందుకు ఒక వేదికగా అప్పట్లో సీనియర్ జర్నలిస్టులు అందరూ ఉపయోగించుకున్నామన్నారు. ఎన్నో పోరాటాలు ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనచరిత్ర గజ్వేల్ ప్రెస్ క్లబ్ ది అని, కల్తీకల్లు పై పోరాటం, నిరక్షరాస్యత నిర్మూలన, ఏర్పాటు చేసి ప్రముఖ వ్యక్తుల ద్వారా జర్నలిజం విలువలపై అవగాహన కల్పించమన్నారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ పై బురద జల్లడం ఐక్యతలో విచ్చినం తేవడానికి కొన్ని శక్తులు కుట్రపడ్డాయని ఆశక్తులకు ఈ రోజు జరుగుతున్న సభ మేము తెచ్చిన సావనీర్ కాలం పోరు పుస్తకమే సమాధానమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎస్సీ ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, డియూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు రంగాచారి టీయూడబ్ల్యూకే జిల్లా ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, లోకసత్తా తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త బండారు రామ్మోహన్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బట్టు దయానందరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సంధబోయిన ఎల్లయ్య, స్థానిక విలేకరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- గంజాయి - డ్రగ్స్ - మత్తు పదార్థాలు వద్దు..
- ఆరోగ్యం - జీవితం ముద్దు...
- ఎస్ ఐ ప్రవీణ్ కుమార్..

**నీటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్) :** కుటుంబ జీవితాలను హరిస్తున్న గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని మునగాల పోలీస్ స్టేషన్ ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియపరిచారు. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు వద్దు – ఆరోగ్యం, జీవితం ముద్దు అనే అంశం పై ఆయన మాట్లాడుతూ. గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరగడం, విద్యార్థులు, యువత వాటి బారిన పడటం ఆందోళన కరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల అలవాట్లు జాగ్రత్తతో వ్యవహరించాలని. పేద మార్గాల వైపు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాల వల్ల యువత శరీరకంగానూ, మానసికంగాను తీవ్రంగా బలహీన పడిపోతారని. భవిష్యత్తు నాశనం అవుతుందని ఇటువంటి దురాలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు సరఫరా చేసిన, అమ్మిన, సేవించిన చట్టపరమైన శిక్షలకు గురవుతారని తెలిపారు. కేవలం యువత క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఒక కలగానే మిగిలిపోతుందని అన్నారు. ఎన్నో ఆశలతో మిమ్మల్ని ఉన్నంత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లిదండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఆవేదనకు గురవుతున్నారు. ప్రతి ఒక్కరూ మీ తల్లిదండ్రుల గురించి ఒకసారి ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో



పాటు ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టూ ముడతాయని యువత గ్రహించాలని అన్నారు.

# భూ కబ్జాదారులను తక్షణం అరెస్టు చేయాలి

- వేదాంతపురంలో రూ.10 కోట్లు విలువచేసే దోబీ ఘాట్ కబ్జా
- ఆర్డిఓఆఫీస్ ఎదుటరజకులతోకలిసి సిపిఎం నాయకులుధర్నా

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :**తిరుపతి, సెప్టెంబర్ 8: తిరుపతి రూరల్ పరిధిలో వేదాంతపురం పంచాయతీ సర్వేనెంబర్ 214లో రూ. 10 కోట్ల విలువచేసే ధోబిఘాట్ స్థలాన్ని ఆక్రమించి ఇండ్లు నిర్మాణం చేస్తున్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని సిపిఎం తిరుపతి రూరల్ కార్యదర్శి సుమన్, జిల్లా నాయకులు జయచంద్ర, టిడిపి సాధికార కమిటీ, తిరుపతి నియోజకవర్గం చైర్మన్, తాతయ్యగుంట గంగమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ అశోక్ లు డిమాండ్ చేశారు. తిరుపతి రూరల్ వేదాంతపురంలో కోట్ల రూపాయల విలువచేసే దోబీ ఘాట్ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ రజకులతో కలిసి సిపిఎం నాయకులు సోమవారం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



తిరుపతి రూరల్ వేదాంతపురంలో మాజీ సర్పంచ్, టిడిపి నాయకులు చిరంజీవి రెడ్డి, టిడిపి నాయకులు చెరుకుల చంద్రయా యాదవ్, చంద్ర ముదిరాజ్, రవి రెడ్డి లు కలిసి రజక సంఘంలోనే ఇద్దరితో కుమ్మక్కై కోట్ల రూపాయలు విలువచేసే దోపిగాడు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ చైర్మన్గా ఉండే దోబీ ఘాట్ స్థలాన్ని టిడిపి నాయకులు కబ్జా చేయడం దారుణం అన్నారు. తక్షణం రజకులకు న్యాయం చేయని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామ్మోహన్ రెడ్డి, రూరల్ తాసిల్దారు నాయక్ కు వినత్ పత్రం అందించి తమ సమస్యలను వివరించారు. పరిశీలించి సమస్యను తెచ్చిన పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు విజయ్, శివ, సురేష్, రాజారాం తోపాటు పెద్ద ఎత్తున రజకులు సిపిఎం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన తొగుట మండల నాయకులు



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 8:** బీఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి ని తొగుట మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు..ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ మరణం పట్ల మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, వేల్పుల స్వామి, కొల్చేల్మ స్వామి తదితరులు ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.ఆమె మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు.

# ఎస్ఐ దత్తాద్రికి సీఐగా పదోన్నతి

### 'స్టార్' అలంకరిస్తూ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ అశోక్‌కుమార్




**నేటి సాక్షి - జగిత్యాల (రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సబ్ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న దత్తాద్రి, క్రమశిక్షణతో చేసిన సేవలకు గాను సీఐగా పదోన్నతి పొందారు. సోమవారం ఆయన జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా సేవకు గుర్తింపే పదోన్నతి ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్, దత్తాద్రికి పదోన్నతి చిహ్నంగా మరొక స్టార్‌ను అలంకరించారు. ఇన్నేళ్లుగా ప్రజా రక్షణలో అవిశ్రాంత కృషి చేసిన దత్తాద్రికి పదోన్నతి ఒక గొప్ప గుర్తింపు అని ఎస్పీ అభినందించారు. బాధ్యత మరింత పెరుగుతుంది పదోన్నతి అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని, ముఖ్యంగా పోలీస్ శాఖలో పదవీ విరుద్ధం మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాల్సిన అవసరం ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు. లభించిన పదోన్నతి ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ప్రెస్ క్లబ్ అభినందనలుసీఐగా ప్రమోషన్ పొందిన దత్తాద్రికి జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి, కోరుట్ల 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' అధ్యక్షులు అండ్ ప్రెస్ టీం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# యూరియా కోసం రైతుల కష్టాలు

### పట్టించుకోని అధికారులు..



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 8 :** నారాయణపేట జిల్లాలోని నర్వ మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలో యూరియా కోసం సోమవారం నాడు మండలంలోని వివిధ గ్రామాల రైతులు పైగాపులు గాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం తెల్లవారుజాము నుండి పాస్ పుస్తకాలు బారులు పెట్టడం జరిగిందని రైతులు తెలిపారు. గత 15 రోజుల నుండి యూరియా కోసం మండల కేంద్రానికి రావాల్సిన పరిస్థితి తాపరించిందని వివిధ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రైతులకు సకాలంలో యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఘన సన్మానం



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 8:** నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ మరికల్ మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన డోకూరు తిరుపతిరెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం బిజెపి పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో శాలువాతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా ఎంపీ అరుణమ్మను కలిశారు. ఈ సన్మాన కార్యక్రమంలో పేట జిల్లా బిజెపి పార్టీ నాయకులు ఉమేష్ కుమార్, అప్పంపల్లి గ్రామం మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అపోలో యూనివర్శిటీలో ఘనంగా "ఫిజియో ఫెస్ట్ - 2025"



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)చిత్తూరు, సెప్టెంబర్ 08:** ది అపోలో యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో "ఫిజియో ఫెస్ట్ %-% 2025"ను సోమవారం ఘనంగా నిర్వహించారు. వరల్డ్ ఫిజియోథెరపీ డేను పురస్కరించుకుని ఫిజియోథెరపీ ప్రాముఖ్యతను చాటి చెప్పే విధంగా ఫిజియో ఫెస్ట్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ %-% "ఆధునిక వైద్య విధానాల్లో ఫిజియోథెరపీ కీలక స్థానం సంపాదించుకుంది. మందులు, శస్త్రచికిత్స అవసరం లేకుండానే పేషంట్ల నొప్పులను తగ్గించే శక్తి ఫిజియోథెరపీకి ఉందని తన అనుభవాన్ని పంచుకున్నారు. గర్భిణీ స్త్రీల డెలివరీ సమయంలో, పేషంట్ల రికవరీ పిరియడ్‌లో ఫిజియోథెరపీ అమూల్య సహాయం అందిస్తుందన్నారు. క్రీడా రంగంలోనూ ఫిజియోథెరపిస్టుల సేవలు అత్యవసరం అని, అనేక మంది క్రీడాకారులు వ్యక్తిగత ఫిజియోథెరపిస్టుల సహకారంతో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని డాక్టర్ వినోద్ భట్ పేర్కొన్నారు. గౌరవ అతిథి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు ఫిజియో ఫెస్ట్%-%2025ను అధికారికంగా ప్రారంభించి, పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రముఖ ఫిజియోథెరపిస్టు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్స్ (ఐఏపి) అధ్యక్షుడు డాక్టర్ సంజీవ్ కె. ఝా వర్చువల్‌గా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్, అలైడ్ హెల్త్ సైన్సెస్ హెడ్ డాక్టర్ సుచరిత, ఫ్యాకల్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.ఎల్. రమ్యకృష్ణ, పెద్ద సంఖ్యలో బిపిటి, ఎంపిటి విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు అందజేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్**




**నేటి సాక్షి - బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్, పార్టీ నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు.మంత్రి సహకారంతో చెక్కుల మంజూరు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారంతో వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేస్తున్న సహాయం ప్రతి కుటుంబానికి ఆర్థిక బలాన్నిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొడిమ్యాల రాజన్న, పోచమ్మ కమిటీ చైర్మన్ మసర్తి నర్సయ్య, దసర్తి పోసన్న, నగునూరి వెంకన్న, నక్క శంకర్, ఆది జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మించారు 4 జి కనెక్షన్ మరిచారు



**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** భారత్ సంచార నిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) సెల్ వినియోగదారులకు మెరుగైన సేవలంది సేవలందించడంలో నిర్లక్ష్యం చూపుతుంది మండలంలో 17 గ్రామాలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో గన్నేరువరం మండల కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మించారు. 15 ఆగస్టు నాడు దేశవ్యాప్తంగా ఫోర్ జి సేవలు అందించాలని ప్రభుత్వం భావించిన ఇంత వరకు 4 జి సేవలు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతుంది. గన్నేరువరం మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు తాసిల్దార్ వ్యవసాయ శాఖ కార్యాలయం పోలీస్ స్టేషన్ ఎంపీడీవో కార్యాలయకు ఫోర్ జి సేవలు అందక అటు ప్రభుత్వ కార్యాలయాలు ఇటు మండల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే 4 జి సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గట్ల సతీష్

**జిల్లా అధ్యక్షుడు ఎన్నం రాంరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** డిటిఎఫ్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా గట్ల సతీష్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. జిల్లా అధ్యక్షుడు ఎన్నం రాంరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. నరేందర్ పదోన్నతితో ఖాళీ అయిన పదవి ఇప్పటివరకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఏ.నరేందర్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌గా పదోన్నతి పొంది మంచిర్యాల జిల్లాకు బదిలీ కావడంతో ఖాళీ అయిన పదవిని భర్తీ చేయడానికి జిల్లా శాఖ కార్యదర్శి గట్ల సతీష్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు రాంరెడ్డి తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి డి.శ్యామ్, రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు నారాయణ రెడ్డి హాజరయ్యారు. జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రామేశ్వర్, రవీందర్ రెడ్డి, పద్మ, కార్యదర్శులుగా రాజేందర్, గంగరాజన్, నీలం సంపత్, ఆడిట్ కమిటీ కన్వీనర్ హరికృష్ణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గట్ల సతీష్‌కు జిల్లా కమిటీ అభినందనలు తెలిపి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

# ఓటరు జాబితా,సలహాలు, సూచనల కోసం సమావేశం

**ఎం పి డి ఓ రమాదేవి**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరేళ్ళ బాపు ) :** జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో సమస్త రాజకీయ పార్టీ ప్రతినిధుల తో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు ఓటర్ లిస్ట్, పోలింగ్ స్టేషన్లో ప్రచురించిన దానిపై అభ్యంతరములు, సలహాల కోసం సమావేశం నిర్వహించడమైనది అని ఎం పి డి ఓ రమాదేవి తెలిపారు.

# గంభీర్ పూర్ యువకిషోరం 'ఆర్కే' విజయగాథ

- **'అవకాశాల' సృష్టికర్త.!-**
- **నేటి తరానికి ఆశాకిరణం**



**నేటి సాక్షి - కోరుట్ల టౌన్ ( గణేష్ గొల్లపల్లి ) :** ఉద్యోగం కోసం తలుపులు తట్టి తిరిగే నిరుద్యోగ యువతకు ఆకాశానికి నిచ్చెనలా అవకాశాల జాబ్ మేళా మార్గదర్శకుడిగా వెలిగిన ఆర్‌కే %-% వేలాది కుటుంబాల్లో వెలుగునింపిన ప్రేరణాత్మక విజయగాథ.'నేటి సాక్షి' పాఠకుల కోసం. అందరూ ప్రేమతో 'ఆర్‌కే' అని పిలిచే 'రాజు'.. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం గంభీర్‌పూర్‌కి చెందిన సాధారణ యువకుడు. ఎంబీఏ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసినప్పటికీ, పోటీ ప్రపంచంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు అతనికి కొత్త ఆలోచనను ఇచ్చాయి. 'ఉద్యోగం సంపాదించడం కష్టం అయితే, ఎందుకు ఉద్యోగాలను సృష్టించకూడదు.?' అన్న ఆలోచనే ఆర్‌కే జీవితం మార్చింది.!

**ఉపాధే అతని లక్ష్యం.!**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఆయన జాబ్ మేళా అనే కాన్సెప్ట్‌ను ఆవిష్కరించారు. ప్రతి యువకుడి, యువతికి ఒక్క అవకాశం ఇస్తే వారు సమాజాన్నే మార్చగలరని ఆయన నమ్మకం. ఈ నమ్మకాన్ని నిజం చేస్తూ, ఇప్పటి వరకు లక్షకు పైగా యువత ఉద్యోగాలు పొందేలా దోహదపడ్డారు.

**అవార్డుల జల్లు %-% ప్రశంసల వర్షం**

వేలాది యువజీవితాలను వెలుగులోకి తెచ్చినందుకు ఆర్‌కే వివిధ సంస్థల నుంచి ప్రశంసలతో పాటు గౌరవాలు, అవార్డులు, సన్మానాలు అందుకున్నారు. ఇవి ఆయనకే కాకుండా, ఆయన వెనుక నిలిచిన ప్రతి యువకుని కలల సాధనకు గుర్తింపులుగా నిలిచాయి.

**వివిధ వేదికలు %-% ప్రేరణా క్షేత్రాలు**

తన ఉద్యోగ బాధ్యతలతో పాటు సమాజానికి ప్రేరణ కలిగించేలా వివిధ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. హెచ్‌ఆర్ కాన్క్లేవ్‌లు కంపెనీ లీడర్లతో మీట్స్ లీడర్‌షిప్ టాక్ షోలు ఈ వేదికల ద్వారా ఆయన 'ఉద్యోగం మాత్రమే కాదు కెరీర్, వ్యక్తిత్వం, విలువలు, ధ్యేయమ'నే ఆలోచనను యువతలో నాటుతున్నారు. జాబ్ మేళా విజయగాథ కరీంనగర్, సిద్దిపేట్, హైదరాబాద్-హస్తినాపురం, వరంగల్-జనగాం, నారాయణపేట-మహబూబ్‌నగర్, శంషాబాద్ వంటి ప్రాంతాల్లో జాబ్ మేళాలను నిర్వహించి, వేలాది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ మేళాలు కేవలం ఉద్యోగ వేదికలు మాత్రమే కాకుండా, కొత్త ఆశలకి నిలయాలుగా మారాయి.

**మార్గదర్శకుడైన ఆర్‌కే**

ప్రస్తుతం హైదరాబాద్‌లో హెచ్‌ఆర్ హెడ్‌గా పని చేస్తున్న ఆయన, తన కృషితోనే కాకుండా తన మాటలతోనూ యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నారు. వేలాది ఆశల వెనుక ప్రతిబింబంలా వెలుగుతున్న ఆర్‌కే కథ, ప్రేరణ కోసం ఎదురు చూస్తున్న ప్రతి యువకుడికి ఆశాకిరణమే.! ఇది కేవలం విజయగాథ కాదు నిరుద్యోగం అంధకారాన్ని జయించి అవకాశాల ఆకాశాన్ని అందుకోవచ్చని నిరూపించిన యువకిశోరం ఆర్‌కే జీవనయానం.!

# వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణనే ధ్యేయం



- **నీట్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజయ్య**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య )**

వైద్య విద్యార్థుల హక్కుల పరిరక్షణకే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామని నీట్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య అన్నారు. తెలంగాణ స్థానికత అంశంపై ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో జీవో 33 అమలుకు న్యాయపోరాటం చేసి సాధించిన విజయంతోనే రాష్ట్ర స్థాయి అసోసియేషన్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

**రాష్ట్ర కమిటీ ఎన్నికలు**

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా మల్లోజు సత్యనారాయణ చారిని, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి అంజయ్యను, ప్రధాన కార్యదర్శిగా పొడిశెట్టి రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే జాయింట్ సెక్రటరీలుగా డి. రఘుపతి, రాజు, చీఫ్ అడ్వైజర్‌గా బీరెల్లి కమలాకర్‌రావు, కోశాధికారిగా ఎం.శ్రీధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎస్.భాస్కర్‌రావు, కె.రవికుమార్, పి.సుజాత, కార్యవర్గ సభ్యులుగా గడ్డం స్వప్న, పబ్బం మానస, కె.నరహరి, టి.రత్నప్రసాద్, నరేందర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

**జీవో 33 అమలు పట్ల పోరాటం**

అంజయ్య మాట్లాడుతూ, గతేడాది జీవో 33 పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో తెలంగాణకు చెందిన 86 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లను కోల్పోయారని, ఈ ఏడాది కూడా మరోసారి 459 మంది విద్యార్థులు నష్టపోయే పరిస్థితి తలెత్తిందన్నారు. దీనిపై అసోసియేషన్ పోరాటం చేసి, జీవో 33 ఖచ్చితమైన అమలు జరిగేలా విజయాన్ని సాధించామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

**భవిష్యత్‌లో పోరాటాలు**

అసోసియేషన్ ఇకపై కూడా స్థానికత అంశం మాత్రమే కాకుండా వైద్య కళాశాలల్లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలపై నిలబడుతుందని అంజయ్య స్పష్టం చేశారు. ర్యాగింగ్ వంటి సమస్యలు, విద్యార్థుల సంక్షేమం, సూచనలు%-%సలహాలపై కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థుల సమస్యలను ఆందోళనల ద్వారా గానీ, వినతిపత్రాల ద్వారా గానీ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

# బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

- **అధికారులకు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా ఆదేశాలు**
- **గ్రీవెన్స్ డే లో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్, స్వయంగా బాధితులను కలిసి వారి సమస్యలను ఆరా తీశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులను ప్రత్యక్షంగా కలిసిన ఎస్పీ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా విన్నారు.

**అధికారులతో ప్రత్యక్ష ఆదేశాలు**

బాధితుల ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, కేసుల పూర్తి వివరాలు తక్షణమే సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు సౌకర్యంగా తమ సమస్యలను చెప్పుకునే వేదికగా గ్రీవెన్స్ డే కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. బాధితుల ప్రతి సమస్యకు సమయానికి న్యాయం జరగడమే తమ ప్రధాన ధ్యేయమని, జిల్లాలో పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో నమ్మకం పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
9 సెప్టెంబర్2025



# పోలీస్ క్వార్టర్స్‌లో పెట్రోల్ బంక్ అవసరం

- ప్రజల రద్దీ పెరుగుతున్నా నిర్ణయం ఆలస్యం
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి
- జగిత్యాల ఎస్పీకి వినతి పత్రం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి సోమవారం మీడియా సమావేశం నిర్వహించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు.



### పట్టణంలో పెట్రోల్ బంక్ అవసరం

జీవన్ రెడ్డి మాట్లాడుతూ, జగిత్యాల పట్టణంలో న్యూ బస్టాండ్ నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు ప్రజల రద్దీ రోజురోజుకీ పెరుగుతోందని, కానీ ఈ మధ్యలో ఒక్క పెట్రోల్ బంక్ కూడా లేనందున ప్రజలు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో జిల్లా పోలీస్ అధికారులు పట్టణ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న పోలీస్‌క్వార్టర్స్ వద్ద పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ, 2023లో టెండర్లు పిలిచిన తర్వాత ఆ నిర్ణయం అమలు కాకుండా నిలిచిపోయిందని తెలిపారు.

### పోలీస్ కుటుంబాలకు ఆదాయం- ట్రాఫిక్ తగ్గింపు

పోలీస్‌క్వార్టర్స్ స్థలాన్ని కమర్షియల్, వాణిజ్య పరంగా వాడుకోవడం ద్వారా పోలీస్ శాఖకు, పోలీస్ కుటుంబాలకు ఆదాయం కలుగుతుందని జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అలాగే ఆ ప్రాంతంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తే యావర్ రోడ్డుపై ట్రాఫిక్ రద్దీ తగ్గే అవకాశం ఉందని సూచించారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించామని, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.

### కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తప్పిదాలు

కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడుతూ జీవన్ రెడ్డి, 'బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ వద్ద కాకుండా తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్టును నిర్మించి ఉంటే సాంకేతిక సమస్యలు తలెత్తేవి కావు' అని అన్నారు. నేషనల్ డ్యామ్ అథారిటీ కూడా తుమ్మడిహట్టి వద్ద నిర్మించడం సరైనదని అభిప్రాయపడిందని గుర్తు చేశారు ప్రస్తుత ప్రభుత్వానికి విజ్ఞప్తి గత ప్రభుత్వ తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం పునరావృతం చేయకూడదని సూచిస్తూ, తక్షణమే తుమ్మడిహట్టి వద్ద కొత్త బ్యారేజ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. కేవలం రూ.10,000 కోట్ల వ్యయంతో అక్కడ బ్యారేజ్ నిర్మించి, నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టు వరకు తరలించే అవకాశం ఉందని ఆయన అన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి



- బూత్ స్థాయిలోనుంచే మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ప్రధాన లక్ష్యంగా జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ కృషి చేయాలని, ఇందుకోసం బూత్ లెవల్ నుంచే మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందిరాభవన్‌లో మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్కా లంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు సోమవారం జగిత్యాల కేంద్రంలోని ఇందిరాభవన్‌లో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం జరిగింది. దీనికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ హాజరై, జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల పురోగతి, రానున్న ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ పోషించాల్సిన పాత్రపై సభ్యులకు వివరణ ఇచ్చారు.

### కాంగ్రెస్ జెండా ఎగిరేలా కృషి చేయాలి

ఈ సందర్భంగా తాటిపర్తి విజయలక్ష్మి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పల్లె పల్లెనా కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా మహిళా కాంగ్రెస్ ప్రతి బూత్‌లో కృషి చేయాలని సూచించారు. మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గెలుపే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు.

### మహిళల కోసం కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఒక వరమని, త్వరలోనే చేయూత కార్యక్రమం ద్వారా పెన్షన్‌దారులకు ఊరట కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే స్వయం సహాయక బృందాలకు ఆర్టీసీలో భాగస్వామ్యం కల్పించి బస్సులు కొనుగోలు చేసే అవకాశం కల్పించడం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మహిళలను ఆర్థికంగా బలపర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ, మాజీ కౌన్సిలర్లు అనుమల్ల జయశ్రీ, పద్మ సింగరావు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిప్పరి అనిత, జిల్లా మహిళా కాంగ్రెస్ బాధ్యులు అల్లాల సరిత, చిట్ల లత, రూప, ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షురాలు మంజుల, మాజీ కౌన్సిలర్ రేణుకతో పాటు మండల, పట్టణ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# అదను దాటితే అంతే సంగతులు

యూరియా లేక.. పంటలు డీలా

**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 8 :**ఎదిగే సమయంలో తీవ్రమైన కొరత అతివృష్టితో దెబ్బతిన్న పంటలు రికవరీ చేసుకునే అవకాశం కరువు వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు అపార నష్టం సిద్దిపేట జిల్లాలో పరిస్థితిపై పరిశీలన తొగుట: యూరియా కొరత తీవ్ర పంట నష్టాన్ని కలిగిస్తున్నది. ఎదుగుదల లోపించడం, తెగుళ్లు వ్యాపించడంతో ఇప్పటికే వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. మరోవైపు అతివృష్టి వల్ల నీట మునిగిన పంటలను రికవరీ చేసుకునే అవకాశం లేకుండా పోయింది. కొన్ని చోట్ల రైతులు ఇప్పటికే వానాకాలం పంటలపై ఆశలు వదులుతున్నారు. సిద్దిపేట జిల్లాలో పంటల పరిస్థితిపై పరిశీలన జరిపింది. జిల్లాలో 4.87లక్షల ఎకరాలకుపైగా పంటలు సాగులోకి వచ్చాయి. ఇందులో వరి 3.40లక్షల ఎకరాలు, మొక్కజొన్న 27,820, ఎకరాలు, కంది 6594 ఎకరాల్లో సాగులోకి రాగా పత్తి 1.06లక్షల ఎకరాలపైగా సాగులోకి వచ్చింది. మిగిలిన విస్తీర్ణంలో ఇతర పంటలు సాగులోకి వచ్చాయి. కానీ ఈసారి యూరియా కొరత రైతులను కుంగదీస్తున్నది. వానాకాలం సీజన్ మొత్తానికి 40వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా.. ఇప్పటివరకు కేవలం 28,882 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. పంటలు ఎదిగే కీలకమైన సమయంలో యూరియా ఒక్క బస్తా దొరకడం గగనమవుతుండగా. .రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.



### వేలాది ఎకరాల్లో పంట నష్టం

పంటలు ఎదిగే సమయంలో యూరియా దొరక్క వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. మరోవైపు భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను రికవరీ చేసుకునే అవకాశం లేకుండా పోయింది. ప్రత్యేకించి వరికి తీవ్ర నష్టం కలిగింది. జిల్లాలోని చాలా చోట్ల వరద ఉధృతికి వరి ఇసుక మేట వేసి వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. లోతట్టు చేలల్లో పత్తి నీటి మునిగి రంగుమారుతోంది. మరోవైపు వేరుకుళ్లు ఇతర తెగుళ్లు విజృంభించాయి. దీనివల్ల దిగుబడి భారీగా పడిపోయే దుస్థితి నెలకొన్నది. కొన్ని చోట్ల రైతులకు పెట్టుబడి కూడా దక్కని స్థితిలో పంటలు ఉన్నాయి. మొక్కజొన్న పంటకు సైతం భారీ నష్టం జరిగింది. అతివృష్టి వల్ల జిల్లాలో 7759 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. పూర్తిస్థాయి అంచనా కోసం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నారు. ఇకపోతే అదనుకు యూరియా వేయపోవడం వల్ల జిల్లావ్యాప్తంగా వరి సుమారుగా 20వేల ఎకరాలకుపైగా పత్తి 10వేల ఎకరాలు, మొక్కజొన్న 4వేల ఎకరాలకుపైగా దెబ్బతిన్నట్లు అంచనా.

### యూరియా దొరక్క వరి దెబ్బతింది

నాలుగు ఎకరాల్లో వరి సాగు చేసిన. ఎన్ని రోజుల నుంచి తిరుగుతుండగా, మూడు బస్తాల యూరియా దొరికింది. ఇది ఏ మూలకు సరిపోలేదు. దీనివల్ల పంట ఎదుగుతలేదు. ఇప్పటికై యూరియా అందకపోతే పంట మీద ఆశలు చాలించుకోవాల్సిందే.

**రైతు.. బోయిని బాలరాజు గ్రామం తుక్కాపూర్.. మండలం, తొగుట**

# నవభారత్ సాక్షరత సమర్థవంతంగా నిర్వహించాలి

ఎంపీడీవో- రమేష్ దీన్ దయాల్,ఎం ఈ ఓ - వెంకటేశ్వర్లు.




**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్) :** నవభారత్ సాక్షరత కార్యక్రమాన్ని సమ–ర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎంపీడీవో రమేష్ దీని దయాల్ మాట్లాడుతూ. నిరక్షరాశులయినా వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దటానికి , చదవటం, వ్రాయటం, నేర్చుకోవడం వలన సమాజంలో మోసపోకుండా ఉంటారని తెలియపరిచారు. అలాగే ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. 15 సంవత్సరాల పైబడిన నిరక్షరాశులను గుర్తించి 100 శాతం ప్రాథమిక అక్షరాసులుగా తీర్చిదిద్దడంతో సమాజంలో దూపిడికి గురి కాకుండా, కుటుంబ అభివృద్ధికి తోడ్పడతారని అన్నారు. ఉల్లాస్ నవభారత్ సాక్షరత కార్యక్రమాన్ని మండల స్థాయిలో వేగవంతం చేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అరుణాకర్, ఆర్పీలు ఉపేందర్, కోటేశ్వరరావు, సిఆర్పీలు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వివోఏ పాల్గొన్నారు.

# రూ. 60లక్షల విలువైన 36 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

6గురు స్మగ్లర్లు అరెస్టుతో పాటు లాగేజ్ వ్యాను, కారు తో సహా టూవీలర్ సీజ్




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి అలిపిరి చెర్లోపల్లి మార్గంలోని అటవీప్రాంతంలో కర్ణాటకకు తరలిస్తున్న 5 ఎర్రచందనం వేర్లతో 36 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఆరుగురు స్మగ్లరును టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఇంకా లగేజీ వ్యాను, కారు తో సహా టూ వీలర్ లను సీజ్ చేశారు. టాస్మ్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డిఎస్పీ ఎండీ షరీఫ్ మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ అటవీ సిబ్బంది చైతన్య, కిషోర్ లతో కలసి అలిపిరి నుంచి చెర్లోపల్లి వైపుగా కూంబింగ్ చేపట్టింది. అరవింద్ ఐ ఆసుపత్రి సమీపంలో అటవీప్రాంతంలో కొన్ని వాహనాలు కనిపించాయి. వాటిని సమీపించడంతో కొంతమంది వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ఆరుగురిని పట్టుకున్నారు. వాహనాలు తనిఖీ చేయగా 27 ఎర్రచందనం దుంగలు లభించాయి. పరిసరాల్లో మరో 9 కనిపించాయి. మొత్తం 36 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 60 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. పట్టుబడిన వారిని విచారించగా వారిలో .ముగ్గురు కర్నాటక లోని కట్టిగేనా హళ్లి, మరో ముగ్గురు అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన వారుగా గుర్తించారు. వాహనాలు, దుంగలతో సహా వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. వారిని డీఎస్పీ వి.శ్రీనివాస రెడ్డి, ఏసీఎఫ్ జె.శ్రీనివాస్ లు విచారించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల పంపిణీ




**నేటి సాక్షి,కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల పంపిణీ కార్యక్రమం సోమవారం కోరుట్ల పట్టణములోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిందర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, నేటి విద్యార్థులే రేపటి భావి సమాజ నిర్మాతలని, ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని విద్యార్థులు శ్రద్ధగా విని, సమాజ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ , మండల విద్యాధికారి గంగుల నరేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.గంగాధర్, బి.ఆనందరావు, నల్లభూమయ్య, జోష్ణ, ఉపాధ్యాయ సంఘ సభ్యులు,ఉపాధ్యాయ, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


మంగళవారం
9 సెప్టెంబర్ 2025

# ఘనంగా పేటలో మిలాద్ ఉన్ నబి ర్యాలీ



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 8 :** నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం మిలాద్-ఉన్-నబి ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. ర్యాలీలో మెయిన్ చౌక్ దగ్గర జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు పాల్గొని ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... మిలాద్ ఉన్ నబి పండుగ శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతిక అని అందరూ ఐక్యత స్నేహభావంతో జీవించాలని సూచించారు. నారాయణపేట జిల్లాలో ఈనెల 5వ తేదీన మిలాద్ ఉన్ నబి పండుగ ఉన్నందున అదే రోజు గణేష్ నిమజ్జనం ఉన్నందున ముస్లింలు గొప్ప ఔదార్యాన్ని చాటుతూ తమ ర్యాలీని ఎనిమిదో తేదీ నాటికి వాయిదా వేయడం గొప్ప విషయమని అలాగే నారాయణపేట జిల్లా అంటే హిందూ ముస్లిం లు భిన్నత్వంలో ఏకత్వంగా కలిసి ఉండి తమ ఐక్యత చాటాలని ఎస్పీ గారు తెలిపారు. ఇలాంటి పండగలలో నేను పాల్పంచుకోవడం ఎంతో ఆనందంగా ఇచ్చిందని తెలిపారు. మిలాద్ ఉన్ నబి ర్యాలీ మార్గమంతా పోలీసుల భద్రత ఏర్పాట్లు చేయగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతతో పర్యవేక్షణ చేపట్టారు. ర్యాలీలో అదనపు ఎస్పీ ఎండీ. రియాజ్ హూల్ హాక్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, సీఐ శివ శంకర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, నరేష్, సునీత, గాయత్రి, కృష్ణ చైతన్య పోలీసు లు, హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# 19 మంది విద్యార్థులకు కరాటేలో బంగారు పతకాలు




**నేటిసాక్షి, రాయికల్:** కరీంనగర్ లోని రెవెన్యూ భవన్లో ఈనెల7న జరిగిన 3వ రాష్ట్ర స్థాయి ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కుంగ్ ఫు ,కరాటే ఛాంపియన్షిప్ ,2025 పోటీలలో రాయికల్ మండలానికి చెందిన 19 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. కరాటే మాస్టర్లు కనుక ప్రభాకర్, ప్రవీణ్ కుమార్ల వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు 19 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులు పడకంటి జాహ్నవి (స్పారింగ్ ), యశోద సాహిత్య (స్పారింగ్ ), కనుక అశ్విత్నంద (స్పారింగ్ ), ఇంద్రాల చైత్రిక (స్పారింగ్ ). ఉట్నూరి జాహ్నవి (ఇటిక్యాల ), గోసికొండ విష్ణుప్రియ, చిలివేరి సమన్వి, చిలివేరి విహాన్, రాజారపు శివాని, రాజారపు నిత్యశ్రీ, బండపెల్లి మానిరుథ్, బొమ్మకంటి రుగ్వేద్, స్థంభం పావని, బూర్గుల శ్రీకృతి, పటేల్ మిశ్రీ, కడకుంట్ల సాత్విక్, కనుక వికాన్షి, పెరుమండ్ల విశ్వర్షి, పెరుమండ్ల విహారి కటాస్ విభాగాలలో పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఎస్ఐ సుధీర్రావు తదితరులు అభినందించారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు



**నేటిసాక్షి, రాయికల్ :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ బాలుర ఉన్నత పాఠశాల లో సోమవారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రాయికల్ మండలంలో పనిచేస్తున్న 240 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులలో వివిధ కేటగిరీలకు చెందిన 22 మంది సీనియర్ ఉపాధ్యాయులతో పాటు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన రాయికల్ మండల ఉపాధ్యాయులు సురేందర్, సతీష్, నరేష్, సుజాత లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, భోగ రమేష్, రమణి ఉపాధ్యాయ సంఘ నాయకులు అంతడుపుల గంగారాజం, రజనీకాంత్, రాజ్ కిషోర్, లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానించిన పోపా సభ్యులు



**నేటిసాక్షి, రాయికల్ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన జగిత్యాల జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయురాలుగా రాయికల్ మండలం తాట్లవాయి ప్రభుత్వం పాఠశాల కు చెందిన ఆడెపు సుజాతను రాయికల్ మండలం పోపా ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండలం పోపా అధ్యక్షులు దాసరి రామస్వామి, ప్రధాన కార్యదర్శి సిరిపురం మహేష్, కోశాధికారి దాసరి కృష్ణ హరి, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు,పోపా సభ్యులు గాజేంగి రాజేశం, గుట్ట సత్యనారాయణ, కటకం భూమేశ్వర్, తాటిపాముల రమేష్, కల్పన, లక్ష్మి, చంద్రకళ, స్వప్న, మహేష్, ఉష కోల రాము, సురేందర్, రాజ్ కిరణ్, రమేష్, నరేష్, మధు,మచ్చ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరు..ఊరంతా..'గాజుల సందడి'.!!

- రాగోజీపేట ఆడపడుచుల ఐక్యతా సంబరం
- గుట్టపైకి తరలివెళ్లిన 500 మంది మహిళలు
- గ్రామస్థులంతా ఒకే కుటుంబమైన వేళ





**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య )** ఊరంతా ఒకతాటిపై..ఆ ఊరు ఓ మారుమూలనున్న చక్కని పల్లెటూరు.! చుట్టూ పచ్చని గుట్టలు.. పొలాల మధ్యలో రాగోజీపేట అనే చిన్న గ్రామం. బయటివారికి నిశ్శబ్దంగా కనిపించే ఈ ఊరు, ఒక ప్రత్యేక పండగ రోజు మాత్రం రంగుల మేళవింపుతో కళకళలాడింది.



అక్కడి మహిళలు అందరూ ఒకచోట చేరి..ఒకే కుటుంబమైంది.'స్నేహబంధాని'కి ప్రతీకగా గాజులు మార్చుకోవడం, పసుపు కుంకుమ పెట్టుకోవడం, పాటలు పాడుతూ, ఆటలాడుతూ నవ్వులు పంచుకోవడం చూసినవారికి ఆ ఊరు ఒక 'వసుధైక కుటుంబం'లా అనిపించింది.!

## గాజులు స్నేహానికి ప్రతీక

గాజుల పండగ అంటే సాధారణంగా ఇద్దరు%-%ముగ్గురు స్నేహితుల మధ్య జరిగేది. కానీ రాగోజీపేటలో మాత్రం దాదాపు 500 మంది మహిళలు ఒకేచోట చేరి 'మనందరం స్నేహితులమే'అని చెప్పుకుంటూ గాజులు మార్చుకోవడం విశేషం. మెహందీ వేయడం, పసుపు కుంకుమ పెట్టుకోవడం, ఆ తర్వాత గాజులు వేసుకోవడం ఈ క్రమం ప్రతి ఒక్కరి ముఖంలో ఆనందాన్ని రోజంతా నిలిపింది.

ఆటలు, పాటలు-ఆనంద సముద్రం

గాజులు వేసుకున్న తర్వాత ఊరంతా ఒక్కసారిగా ఉత్సవవాతావరణంలో తేలిపోయింది. దాండియా ఆటలు ఆడుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలు ఉల్లాసంగా గడిపారు. వృద్ధులూ, యువతులూ, చిన్నారులూ అందరూ కలిసి నవ్వులు పంచుకోవడం, కేరింతలు కొట్టుకోవడం చూసి పక్క ఊళ్లవారు కూడా ఆశ్చర్యపోయారు.

## సంప్రదాయం-ఆధునికత మేళవింపు

ఈ మధ్య కాలంలో స్నేహితుల మధ్య గాజుల పండగ చేయడం ట్రెండ్‌గా మారింది. కానీ రాగోజీపేటలో మాత్రం ఒక అడుగు ముందుకు వేసి 'గ్రామమంతా స్నేహితులమే' అన్న భావనను చాటిచెప్పారు. ఇది కేవలం పండగ కాదు పల్లె సంస్కృతిలో దాగి ఉన్న కలిసికట్టుని, సామాజిక ఐక్యతను బయటపెట్టిన ఘట్టమైంది.

## పల్లె-ఐక్యతకు నిదర్శనం

ఈ పండగను గ్రామ మాజీ సర్పంచ్ బాలసాని లహరిక ఆధ్వర్యంలో నిర్వహించడం మరో ప్రత్యేకత. ఒకే ఊర్లో వేర్వేరు వయసుల మహిళలు కలిసి పండగ చేసుకోవడం గ్రామ ఐక్యతకు నిదర్శనం. చివర్లో స్వీట్లు పంచుకుని, పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకుని కార్యక్రమాన్ని ముగించారు.

## పల్లె సంస్కృతికి ప్రతిబింబం

రాగోజీపేట గాజుల పండగ ఒక చిన్న వేడుకే అయినా, అది చూపించిన సందేశం మాత్రం గొప్పది. 'స్నేహమే పండగ, ఐక్యతే ఉత్సవం' అన్న భావనతో గ్రామమంతా ఒక్కటై, సంప్రదాయాన్ని కొత్త రూపంలో నిలిపారు. ఇది కేవలం గాజుల పండగ కాదు%ౌ% ఒక సమాజం కలసి సంబరాలు చేసుకోవడమే పల్లె సంస్కృతిలోని గొప్పతనమని మరోసారి రుజువైంది.

# మందులు, వైద్య పరికరాలపై జిఎస్టి తగ్గింపు పట్ల హర్షం

- మందుల ధరలను నియంత్రించాలని డిమాండ్
- జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థ రక్షిత్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం ప్రైవేట్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి పార్థ రక్షిత్ మాట్లాడుతూ, 56వ జిఎస్టి కౌన్సిల్ సిఫారసు మేరకు కేంద్ర ప్రభుత్వం మందులు, వైద్య పరికరాలపై సుంకం తగ్గించిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

## జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న 33 ముఖ్య నిర్ణయాలు

ప్రజలకు కొంత ఉపశమనం కలిగిస్తాయని ఆయన వివరించారు. అందులో భాగంగా అత్యవసర సమయంలో ప్రాణాలను రక్షించే మందులపై జిఎస్టి 12% నుండి 0% కు తగ్గించారు. క్యాన్సర్, అరుదైన వ్యాధులు, తీవ్రమైన రుగ్మతల చికిత్సలో వాడే మూడు ముఖ్యమైన మందులపై సుంకం 5% నుండి 0% కు తగ్గించబడింది. మిగతా అన్ని మందులపై పన్ను శాతం 12% నుండి 5% కు తగ్గించడం గమనార్హమన్నారు. అలాగే శస్త్రచికిత్స, దంత వైద్యం, వెటర్నరీ పరికరాలపై పన్ను 18% నుండి 5% కు తగ్గింపు నిర్ణయం తీసుకోవడం సానుకూలమన్నారు. గాజు, బాండేజీలు, డయాగ్నస్టిక్ కిట్లు, గ్లూకోమీటర్ వంటి పరికరాలపై పన్ను 12% నుండి 5% కు తగ్గించడం ప్రజలకు మేలు చేస్తుందని అన్నారు.అయితే, మందుల ధరలు నియంత్రణలో లేకపోవడం వల్ల ఇప్పటికే సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పార్థ రక్షిత్ విమర్శించారు. పన్నుల తగ్గింపు ఒక ఉపశమనం అయినా, మందుల ధరలను నిర్ణయించే ప్రస్తుత విధానం కొనసాగితే ఈ ఉపశమనం తాత్కాలికమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం గరిష్ట చిల్లర ధర (ఎంఆర్పి)పై కఠిన నియంత్రణ విధించాలి, నాణ్యమైన మందులు తక్కువ ధరలో అందుబాటులో ఉండేలా చూడాలి అని డిమాండ్ చేశారు.ఈ దిశగా భవిష్యత్తులో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రకటించారు. మందులపై పన్నులను పూర్తిగా ఎత్తివేయాలని, ఇందుకోసం అవసరమైతే ఆందోళనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కే. సునీల్, కార్యదర్శి అరవింద్, నాయకులు కె. నవీన్, ఎం. శ్రీనివాస్, రఘు పాల్ రెడ్డి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
9 సెప్టెంబర్2025


# ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 8 :** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో లిఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 12 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా %జ×, ా×% లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఫిర్యాదులను పరిష్కరించాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ గారు సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు తెలిపారు. 07 ఫిర్యాదులు భూ తగదాలకు సంబంధించినవి రాగా, 03 ఫిర్యాదులు ఆస్తి తగాదాలకు సంబంధించి, 02 ఫిర్యాదులు ఫ్యామిలీ గొడవలకు సంబంధించి రావడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వినతులు ఫిర్యాదులు స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తద్వారా పోలీస్ శాఖ పై భరోసా నమ్మకం కలుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్కు ఇతర కార్యాలయాలకు వెళ్లే ఫిర్యాదుదారులు మధ్యవర్తులను తీసుకెళ్లరాదని స్వయంగా వెళ్లి సమస్యను ఫిర్యాదు ఇచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

# సీనియర్ జర్నలిస్ట్ అరవ జయపాల్ కు ఘన సత్కారం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల)తిరుపతి, సెప్టెంబర్ 8 :** ప్రజా కళావేదిక చైర్మన్, కవి, జర్నలిస్టు, సామాజిక కార్యకర్త అరవ జయపాల్ కు అరుదైన గౌరవం దక్కింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకల్లో భాగంగా, దేశ రాజధాని ఢిల్లీలో జయపాల్ ను ఘనంగా సత్కరించారు. ఢిల్లీలోని ఏపీ భవన్ లో "ఆదిలీల ఫౌండేషన్" చైర్మన్ ఎస్. ఆదినారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అభినందించారు. విద్య, సాహిత్య, సమాజసేవా రంగాల్లో మూడు దశాబ్దాలుగా విశేష సేవలందిస్తున్నారని ప్రశంసించారు. ఇటీవల అరవ జయపాల్ కు జానపద సేవా అవార్డు దక్కింది. విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు చేతుల మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ అవార్డును అందుకున్నారు. ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశికా ఆర్ట్స్, మామ్ ట్రస్ట్, దామోదర జానపదం, లోక్ కళా వికాస్ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో "కృష్ణవేణి జానపద సేవా అవార్డు"ను ప్రదానం చేశారు. తిరుపతి కేంద్రంగా ప్రజా కళావేదిక ఆధ్వర్యంలో పలు జాతీయ స్థాయి జానపద కార్యక్రమాలను అరవ జయపాల్ నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక తిరుపతి జిల్లా అధ్యక్షులుగా, రాయలసీమ అధ్యక్షులుగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విశేష సేవలందిస్తున్నారు. తన సేవలను గుర్తించి, ఢిల్లీలో సత్కరించినందుకు జయపాల్ ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు గౌరవం దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# పార్టీ నుండి తక్షణమే తొలగించాలి

- **తల్లం వెంకట్రావు, సోయం బాబురావులను పార్టీ నుండి తక్షణమే తొలగించాలి**
- **ఎల్ హెచ్ పిఎస్ నగారా భేరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్**



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట (బి.ఆర్.నాయక్) సెప్టెంబర్ 8 :** మరిపెడః గిరిజన తెగల మధ్య గొడవలు సృష్టిస్తున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను పార్టీ నుండి తొలగించాలనిఎల్ హెచ్ పిఎస్ నంగార భేరి మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రాంమూర్తి నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో భూక్య సుధాకర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎల్ హెచ్ పిఎస్ నంగార భేరి లంబాడ హక్కుల పోరాట సమితి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గిరిజన తెగల మధ్య గొవడలు సృష్టిస్తున్న తెల్లం వెంకట్రావు, సోయం బాబురావులను వెంటనే పార్టీ నుండి తొలగించాలన్నారు. సోయిలేని బాబురావు నీవు ఎప్పుడైన రాజ్యాంగం చదివినావా, చదివి ఉంటే ఇలా కులాల మధ్య చిచ్చు పెట్టరని అన్నారు. సొంత రాజకీయ లాభాల కోసం అమాయక ప్రజలను మోసం చేస్తారా అని అన్నారు. మా వేషధారణ, భాషా యాస, సంప్రదాయాలను చూసి అనేక పోరాటాలు చేసిన తర్వాత గతంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీలుగా గుర్తించి రిజర్వేషన్ కల్పించారన్నారు. ఏ ప్రభుత్వమైన ఏ కులానికైన రిజర్వేషన్ కావాలంటే ఇచ్చే విధంగా సహకరిస్తుంది తప్పా ఉన్న రిజర్వేషన్లను తొలగించారని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందంటే అది కేవలం లంబాడీల వల్లనే అని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. లంబాడీ జాతీపై ప్రేమ ఉంటే తక్షణమే వారిని పార్టీ నుండి తొలగించాలని, లేనిపక్షంలో సంఘం కార్యచరణ ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సూక్యానాయక్, సురేష్ నాయక్, సోమ్లా నాయక్, లచ్చిరాం నాయక్, హరి నాయక్, సంధ్యా నాయక్, దామ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ఆధారంగానే మూసీ సుందరీకరణ

- **మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 8 :** పాము పగ తోక సుట్టం అన్నట్లు కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే ప్రాజెక్టు ఆధారంగా మూసీ సుందరీకరణ పనులకు శ్రీ కారం చుట్టారని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు..నాడు ప్రతిపక్ష నేతగా, ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి కాళేశ్వరం కాదు కూలేశ్వరం అని, లక్ష కోట్ల అవినీతి అంటూ ఘోష్ కమీషన్ వేసి, సిబిఐ కి కూడా అప్పగించిన ఆయన నేడు కాళేశ్వరం ఆధారంగా మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కు శ్రీకారం చుట్టి తనంతట తానుగా కాళేశ్వరం ప్రాజెక్టు ఒప్పెనని ఒప్పుకున్నట్లయిందన్నారు. కాళేశ్వరం కూలిపోయిందన్న కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కు సంబంధం లేకుండా మూసీ సుందరీకరణ చేపడుతారా అని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ హయాంలో మూసీ సుందరీకరణకు కేవలం రూ. 16 వేల కోట్లు కేటాయిస్తే, రేవంత్ సర్కార్ లక్షా యాభైవేల కోట్లు కేటాయించడం దుర్వినియోగం చేయడమే అవుతుందన్నారు. మూసీ ప్రక్షాళన కోసం గత ప్రభుత్వ హయాంలోనే 30 మురకి నీటి శుద్దీకరణ.ప్లాంట్ లను నిర్మించడం జరిగిందన్నారు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం కెసిఆర్ హయాంలోనే రూ 4777 కోట్ల తో కేశవ పురం రిజర్వాయర్ కు, కొండపోచమ్మ సాగర్ నుండి ఘనపూర్ కు 10 టీఎంసీ ల నీటి శుద్దీకరణ ప్రాజెక్టు కు శ్రీకారం చుట్టగా రేవంత్ సర్కార్ రద్దు చేయడం జరిగిందన్నారు.. మల్లన్న సాగర్ లో శంకుస్థాపన చేయాల్సిన మూసీసుందరీకరణ ప్రాజెక్టు, హైదరాబాద్ కు గోదావరి జలాల ప్రాజెక్టు కార్యక్రమం కు గండిపేట లో శంకస్థాపన చేయడం సరికాదన్నారు. ముంపు గ్రామాల ప్రజల త్యాగాల పునాధుల మీద మల్లన్న సాగర్, కొండపోచమ్మ తదితర ప్రాజెక్టులు నిర్మించుకున్నామని, వారికి గతంలో నేటి ముఖ్యమంత్రి నాటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి ఎన్నో హామీలు ఇచ్చాడని, వాటిని అమలు చేసిన తర్వాతే ఇక్కడి



నుండి నీటిని తీసుకెళ్ళాలని ఆయన డిమాండ్ చేశారు.

# దిశ కమిటి సభ్యుడికి సన్మానం



**నేటిసాక్షి, రాయికల్:** బిజెపి సీనియర్ నాయకులు హపావత్ బిక్కు నాయక్ను ఇటీవల జగిత్యాల జిల్లా దిశ కమిటి సభ్యుడిగా నియమించగా సోమవారం రాయికల్ పట్టణంలో బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. బిజెపిలో చురుకుగా పని చేసే బిక్కు నాయక్ గతంలో దావన్పెల్లి గ్రామ ఉపసర్పంచ్ గా పని చేసారని పలువురు వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమం లో భూపతిపూర్ సింగిల్విండో చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు రవీందర్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు తిరుపతి నాయక్, మండల కార్యదర్శి సబితా, దావనపెల్లి మాజీ సర్పంచ్ రెబ్బాస్ మల్లయ్య, నాయకులు బలరాం, డాక్టర్ శంకులాల్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ఏపీ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు రామసుబ్బయ్య**



**నేటి సాక్షి :పాములపాడు, సెప్టెంబర్8 :** ఎన్నికల సమయంలో కూటమి నాయకులు వడ్డెరులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏపీ వడ్డెర సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు ఓర్సు రామసుబ్బయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన పాములపాడులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఓర్సు రామసుబ్బయ్య మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నాయకులు జయహో బీసీ కార్యక్రమంలో భాగంగా వడ్డెరులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామన్న హామీని తక్షణమే అమలు చేయాలని సూచించారు. అంతేకాకుండా వడ్డెరులకు ఎస్టీ రిజర్వేషన్ సత్వరమే అమలు చేసి ఎస్టీ కులధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వడ్డెర వృత్తిదారులకు 50 ఏళ్లకే పెన్షన్ మంజూరు హామీ ఏమైందని ప్రశ్నించారు. అంతేకాకుండా కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు నేటికీ అందలేదని ధ్వజమెత్తారు. వడ్డెర్లకు పనిముట్లు జేసీబీలు, బ్లాస్టింగ్ పరికరాలు, క్రెష్షింగ్ యంత్రాలు సబ్సిడీపై అందజేయాలని అన్నారు. రాష్ట్రంలో వడ్డెర్లపై దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న వడ్డెరులను ప్రభుత్వం గుర్తించి నామినేటెడ్ పదవుల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. వడ్డెరులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని లేనిపక్షంలో పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే వడ్డెరులు ఐక్యమత్యంతో మెలగాలని హక్కుల సాధనకై సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో ఎస్టీ రిజర్వేషన్ అమలయ్యేలా తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.

# కరాటే పోటీల్లో మెరిసిన ప్రగతి విద్యార్థులు




**నేటి సాక్షి, రాయికల్ :** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మూడవ రాష్ట్రస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీల్లో రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాల్గొన్న కడకుంట్ల సాత్విక్, స్తంభం పావని, చిలివేరి సమన్వి, బూర్గుల శ్రీకృతి, చిలివేరి విహాన్, మిసారీ అద్భుత క్రీడాస్ఫూర్తి ప్రదర్శించి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. తమ కఠోర శ్రమ, క్రమశిక్షణ, క్రీడాపట్ల చూపిన ఆసక్తితో విజయం సాధించిన విద్యార్థులను పోటీ నిర్వాహకులు కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రగతి పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది. పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ "చదువుతో పాటు విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రతిభావేదికలలోనూ రాణించడం ఎంతో గర్వకారణం.ఈ విజయాలు వారికి భవిష్యత్తులో మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయి" అని పేర్కొన్నారు. అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రగతి విద్యార్థులు ప్రతీ రంగంలోనూ ప్రతిభను కనబరుస్తుండడం పాఠశాల గౌరవాన్ని మరింత పెంచుతోందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ విజయంపై సంతోషం వ్యక్తం చేస్తూ, పిల్లల కృషికి ప్రశంసలు కురిపించారు.

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

13 మంగళవారం 9 సెప్టెంబర్2025

# సన్నవడ్ల బోనస్ డబ్బులు విడుదల చేయాలి



**నేటిసాక్షి, రాయికల్:** వేసంగి వడ్లు విక్రయించి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం సన్నాలకు ఇస్తామన్న క్వింటల్ వడ్లకి రూ.500 బోనస్ ఇప్పటివరకు విడుదల చేయలేదని జగిత్యాల జిల్లా రైతు నాయకులు మెక్కొండ రాంరెడ్డి తెలిపారు. సన్న వడ్లు దిగుబడి తక్కువ అని తెలిసిన రైతులు సన్న వడ్లను బోనస్ ను దృష్టిలో పెట్టుకొని సాగు చేసిన రైతులకునిరాశే మిగిలిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ డబ్బులను విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఈ వర్షాకాలం పంటలు అధిక వర్షాలకు దెబ్బతిని పంట నష్టం జరిగి పొలాల్లో వరదలకి ఇసుక మేటలు వేసి రైతులు పంట నష్టానికి గురైయ్యారని వాపోయారు. పంట నష్టం జరిగిన రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం బోనస్ త్వరగా విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

# వికలాంగుల చేయూత పెన్షన్ దారుల పోరుబాట

ఎమ్మార్పీఎస్ బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో పోరుబాటకు సిద్ధమైన వికలాంగులు వితంతువులు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 08:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలో.. వికలాంగుల మరియు చేత పెన్షన్ దారుల పోరుబాటకు.. మహేశ్వరం మండల కేంద్రం కల్వకోల్ గ్రామం నుంచి మరియు ఆకన్ పల్లి, గట్టుపల్లి, నుండి పెద్ద ఎత్తున మహేశ్వరం ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి పక్కనే రవి మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు విత్తంతులు వికలాంగులు కందుకూర్ లో జరిగే సభకు భారీ ఎత్తున తరలి వెళ్లారు ఈ యొక్క కార్యక్రమంలో బక్కని సత్తయ్య, కొండని వెంకయ్య, బ్యాగరీ నరసింహ, ఎర్ర లక్ష్మయ్య, బడసు మల్లమ్మ, గూడపు జంగమ్మ, తదితరులు ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది

# రసాబసాగా యూరియా పంపిణీ

**నేటి సాక్షి చౌడేపల్లి సెప్టెంబర్ 8 :** అన్నదాత కడుపుకోత పంట పండించి యూరియా వేయడానికి నానా కష్టాలు పడుతున్న రైతన్న ను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.డిమాండ్ ఉన్న విధముగా కాకుండా అరాకొరాగా సరఫరా ఉండటంతో ఒక్కొక్క రైతు సేవాకేంద్రాలలో 150 ప్యాకెట్లు వచ్చాయని, రైతులకు సరిగా అందలేదని రైతులు వాపోయారు.మండలం లోని చారాల, దుర్గసముద్రం,ఆమినిగుంటలలో రసాబసాగా పంపిణీ జరిగింది, అక్కడక్కడ రైతులు ఉద్యోగస్తుల పై తిరగబడ్డారు. కొన్ని చోట్ల ప్రశాంతం గా పంపిణీ జరిగింది.ఈవిషయం పై మండల వ్యవసాయాధికారిని వివరణ అడుగగా మండలానికి 81 టన్నుల యూరియా వచ్చిందని,మన మండలం లో సాగుచేసిన హెక్టార్లకు, వచ్చిన స్టాక్ కు సరిపోతుందని,ఐతే తిరిగి మళ్ళీ ఇండెన్ పెడుతున్నామని, త్వరలోనే తెప్పిస్తామని ఆయన తెల్పారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు శ్రద్ధాంజలి..

కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..



**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్) :**మునగాల మండల పరిధిలోని విజయ రాఘవాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ కార్యకర్త పస్తం సుధాకర్ మృతి చెందిన సంఘటనని తెలుసుకొని సోమవారం వారి నివాసంలో అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే నర్సింహులగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మొగిలిచర్ల ఆంజనేయులు మాతృమూర్తి మంగమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్, పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, కందిబండ సత్యనారాయణ, సోమపంగు సైదులు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు

# దేవుడ్ని తెచ్చేందుకు వెళ్లి..ఆ-దేవుడి వద్దకే వెళ్లి'పోయాడు'



- 13 రోజులకు తాటిపల్లి వద్ద మృతదేహం లభ్యం
- ఎస్సారెస్పీ కాలువలో గల్లంతైన మాజీ జడ్పీటీసీ కుమారుడు శ్రీకర్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శివారులో పదమూడు రోజుల క్రితం దుర్ఘటన జరిగింది.దీంతో వినాయక చవితి పండుగరోజు మాజీ జడ్పీటీసీ కాటిపెల్లి.రాధాశ్రీనివాస్ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. వినాయకుడి విగ్రహం కోసం 'బల్ల' తీసుకువచ్చేందుకు వెళుతూ.. ఎస్సారెస్పీ కెనాల్ లో కూలిన ట్రాక్టర్ నుంచి గల్లంతైన శ్రీకర్ రెడ్డి (28)గల్లంతయ్యాడు. పోలీసుల తీవ్ర గాలింపు చర్యల్లో భాగంగా శ్రీకర్ రెడ్డి మృతదేహం చివరికి 13 రోజుల తర్వాత తాటిపెల్లి శివారులో కెనాల్ లో తేలడంతో అతని ఆచూకీ లభించినట్టయ్యింది.దీంతో తమ చేతికందిన చెట్టంత కొడుకు ప్రాణాలతో కాకుండా.. విగతజీవిగా.. లభించడంతో వారి దుఃఖం కుటుంబ సభ్యుల హృదయాలను పిండేసింది.!

### 'బల్ల' తెచ్చే క్రమంలో బలయ్యాడు

గత నెల వినాయక చవితి సందర్భంగా గ్రామానికి విగ్రహం తీసుకుని వచ్చారు.అయితే ఆ విగ్రహం కింద 'బల్ల' అవసరమైతే..దాన్ని తీసుకువచ్చేందుకు మరోసారి కోరుట్లకు పయనమయ్యారు.ట్రాక్టర్ ను డ్రైవర్ నడిపిస్తుండగా..అతని మరో ఇద్దరు మిత్రులు ఇరువైపులా ఇంజన్ సీట్లలో కూర్చున్నారు. ఇక శ్రీకర్ ఇంజన్ కు..ట్రాలీకి మధ్య 'లింక్' పై నిలబడి ఉన్నారు. ఓం వైపు వర్షం పడుతుండగా..ట్రాక్టర్ అదుపు తప్పి ఎస్సారెస్పీ కాలువలో పడిపోయింది. ఆ క్షణం నుంచి శ్రీకర్ ఆచూకీ దొరకలేదు.అతని ముగ్గురు మిత్రులు గాలింపు చర్యల్లో బతికి బయటకొచ్చారు.

### పదమూడు రోజుల గాలింపు విఫలం

యువకుడు కనిపించకపోవడంతో పోలీసులూ, మత్స్యకారులూ, స్థానికులూ నిరంతర గాలింపు చేపట్టారు. రాత్రింబగళ్లు చేసిన ప్రయత్నాలకూ, బంధువుల కంటతడికీ పదమూడు రోజుల పాటు ఫలితం రాలేదు.

### నిమజ్జనం తర్వాత మృతదేహం లభ్యం

'వినాయక చవితి' రోజు గల్లంతైతే..చివరికి 'వినాయక నిమజ్జనం' తెల్లవారి' ఉదయం జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామ శివారులో శ్రీకర్ రెడ్డి



మృతదేహం కెనాల్ లో తేలింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు.

### శోకసంద్రంలో మునిగిన 'పెద్దాపూర్'

ఉన్నొక్క కుమారుడిని కోల్పోయిన రాధ శ్రీనివాస్ రెడ్డి దంపతుల హృదయవిదాకరమైన రోదనలు చూసిన అక్కడున్నవారందరూ కన్నీరు పెట్టుకున్నారు. బంధువులూ, స్నేహితులూ కూడా ఆవేదనతో ఏడ్చేశారు.˜ఎద్దాపూర్, యెఖిన్ పూర్, రాంరావుపల్లె ,కోనరావుపేట, పరిసర గ్రామాలు మొత్తం ఈ ఘటనతో మౌనంగా మారిపోయాయి. 'బంగారం లాంటి కొడుకుని కాలువ మింగేసింది' అంటూ ప్రజలు వేదన వ్యక్తం చేశారు.

# అధికారంలో అసమర్ధత ముఖ్యమంత్రి పాలనవలన.!

- యూరియా పంపిణీ - సరిగ్గా జరగట్లేదు...?
- ఏవో చుట్టు తిరిగిన ఒక బస్తా దొరకలేదు - పోలీస్ ప హారా మధ్య పంపిణి...?
- పలుకుబడి ఉన్నవారికి పది బస్తాలు - పలుకుబడి లేని వారికి ఒక బస్తా యూరియా దొరకదు...?




**నేటి సాక్షి , మహబూబాబాద్ నరసింహుల పేట( బి. ఆర్. నాయక్) సెప్టెంబర్ 8 :** నరసింహుల పేట మండల కేంద్రంలో పలుకుబడి ఉన్న వారికే యూరియా బస్తా దొరుకుతుంది. రాజకీయం తెలియని ప్రజలకు యూరియా బస్తా దొరకడం చాలా కష్టంగా మారింది. ఉదయం నాలుగు గంటల నుంచి మొదలుకొని సాయంత్రం 8:00 వరకు రైతుకు యూరియా బస్తా దొరకటం లేదు చేతకాని తనము వలన రైతులు కష్టపడి వేసిన మక్కా వరి పత్తి ఇతర పంటలకు సకాలంలో యూరియా అందించకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదురు కొనుచున్నారు తద్వారా రైతులు నష్టాల పాలుఅవుతున్నారు నరసింహుల పేట మండలం లో ఇంకో యూరియా బాగోతానికి ఈ చేతకాని ప్రభుత్వం తెర లేపింది కేవలం పట్టా ఉన్న రైతులకే యూరియా ఇస్తామని చెప్తున్నారు కొంతమంది రైతులకు మాత్రమే పట్టాలు ఉన్నవికాబట్టి పట్టాలు లేని రైతులకు కూడా ఎలాంటి నియమ నిబంధనలు లేకుండా యూరియా అందించాలని కోరుచున్నాను. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన ఏమిటంటే రైతులు పంటలు ఎక్కువ పండిస్తే బోనస్ ఎక్కువ ఇవ్వాల్సి వస్తుంది అనే సాకుతో రైతులకు సరిపడా యూరియా సకాలంలో అందించలడం లేదుగతంలో కేసీఆర్ నాయకత్వం లో అధికారం లో ఉన్న బి ఆర్ ఎస్ పాలనలో సకాలంలో యూరియా అందుకున్న రైతులు నేడు కష్టాలు చవిచూస్తున్నారు ముందు చూపు లేకుండా అదును దాటాక యూరియా అందించి రైతులను అధోగతి పాలు చేయడమే నేటి కాంగ్రెస్ పాలనకు నిదర్శనం కాబట్టి పట్టాలు లేని రైతులకు కూడా ఎలాంటి నిబంధనలు లేకుండా యూరియా అందించాలి

# మిథున్ రెడ్డి కి మధ్యంతర బెయిల్ రావడంతో ప్రత్యేక పూజలు




**నేటి సాక్షి చౌడేపల్లి సెప్టెంబర్ 8 :** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై తప్పుడు కేసుల నుండి విముక్తి కలగాలి అని లిక్కర్ కేసులో మధ్యంతర బెయిల్ రావడంతో వైకాపా మండల అధ్యక్షులు నాగభూషణ రెడ్డి ఆద్వర్యంలో లో నెక్కుంది లో వెలసిన అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో టెంకాయలు కొట్టి ,ప్రత్యేక అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా వైయస్సార్ పార్టీ చౌడేపల్లిమండల జడ్పీటీసి దామోదర్ ,వైయస్సార్ పార్టీ ఉపా అధ్యక్షులు జంగాలపల్లి వెంకట్రమణ,మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఎం. పి. పి. అంజిబాబు, రుక్మిణమ్మ, వెంకటరెడ్డి,మండల ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి యాదవ్,సుధాకర్ రెడ్డి,సర్పంచుల సంఘ అధ్యక్షులు కృష్ణారెడ్డి,పూజా కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ నేటి కూటమి ప్రభుత్వం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సంబంధం లేని తప్పడు కేసులో 40 రోజులకు పైగా ఆదారాలులేకుండా నిర్బంధించడం సమంజసం కాదు అని ఇది కేవలం కక్షపూరితంగా ఉంది అని అన్నారు ,రాజకీయాలకు అతీతంగా, కులాలు చూడకుండా,మతాలు చూడకుండా అందరికి సహాయం చేసిన గొప్ప మనసున్న వ్యక్తి మా మిథున్ రెడ్డి అని మరి అటువంటి వ్యక్తి కి తొందరగా కేసుల నుండి విముక్తి కలగాలి అని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రవి చంద్రా రెడ్డి, ఎం. పి. టీ. సి తొండా శ్రీరాములు,షఫీ, చిన్నా, పరికిదొన బాబు, డిష్ సూరి, సర్పంచులు ఓబుల్ రెడ్డి, శంషీర్ భాషా,కో ఆప్షన్ మెంబర్ రాజా రెడ్డి , నవీన్ కుమార్ రెడ్డి , హరీష్ రాయల్ , బాగ్యాలత హరి రామబాణం శ్రీనివాసులు చరణ్ రెడ్డి ,ప్రమోద్ రెడ్డి వెంకటరమణ రెడ్డి , షేర్ ఖాన్ , సనాఉల్లా , చాంద్ బాషా , నాగేంద్రా మంజు నాథ్ గోపి , రాంకీ ,హరి,గంగాధర్ హరి,వినోద్,గోవర్ధన్ గణేష్ ,వైకాపానాయకులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షునికి మహేష్ కుమార్ కి శుభాకాంక్షలు

- తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి
- పిసిసి అధ్యక్షునికి మహేష్ కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేసిన పారిజాత నర్సింహారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 8 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలానికి చెందిన.. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చికిరింత పారిజాత నర్సింహారెడ్డి.. మాట్లాడుతూ... న్యూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో... తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా టీపిసిసి అధ్యక్షుడు,, ఎమ్మెల్సీ, మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
9 సెప్టెంబర్2025


# కార్యకర్త నుండి కార్పొరేషన్ డైరెక్టర్ గా షేక్ షంషుద్దీన్

- ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనల్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన షేక్ షంషుద్దీన్
- షంషుద్దీన్ ను అభినందించి శాలువ సత్కరిస్తున్న పలువురు ముస్లిం సోదరులు నాయకులు



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** కార్యకర్త నుండి రాష్ట్ర స్థాయి పదవి చేపట్టినన్ను శంషుద్దీన్ కి ప్రత్యేకంగా అభినందనలు అని టిడిపి పార్టీ నాయకులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నా పలు పార్టీలు ఉన్నాయి. రాజకీయంలో వచ్చిన నాయకులు రాజకీయం చేసేందుకు ఆయన నెగ్గేందుకు, ఆలోచన చేసుకొని రాజకీయంలోకి వస్తారు. గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాలుగా పార్టీకి పనిచేసి తర్వాత వారి స్వార్థం కోసం, లబ్ధ్యం పొందడం కోసం పలు నాయకులు పార్టీలు మారుతూ ఉండడం చూసాం. రాష్ట్రంలో పార్టీలు గెలవడం , ఓడిపోవడం సహజం. ఓడిపోయిన తర్వాత నాయకులు పార్టీని జారుకోవడం కూడా సహజమే. కానీ పార్టీ రాష్ట్రంలో ఓడిపోయిన సరే మరల పార్టీని నిలబెట్టాలంటే అది ఒక కార్యకర్త వల్లే సాధ్యం. అందుకొని రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏకైక గుర్తింపు పొందిన పార్టీలలో కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ. అదే కాకుండా కార్యకర్తలకు ఒక గుర్తింపు తీసుకొచ్చే పార్టీ అనే పేరు గణించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ చెప్పడానికి ఎటువంటి సందేహం లేదని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఎన్నికల సమయంలో కాకుండా ప్రజల కష్టాలు పార్టీని బలోపేతాని చేస్తూ వరుసగా విజయాలకు దారి తీసే విధంగా పనిచేసే చరిత్రగా చెప్పుకునే విధంగా కృషి చేసిన వారికి ఫలితంగా ఏదో ఒకటి చేయాలని ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆలోచన చేశారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి సిఫార్సు చేయాలని పలు జిల్లా ఇన్చార్జులకు, నియోజవర్గాల ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇచ్చారు. తదుపరి జిల్లాలో కష్టపడి పని చేసిన కార్యకర్తలకు ఫలితం ఫలితంగా వారికి రాష్ట్రస్థాయి పదవులు కేటాయించడం సంతోషదాయకం. ఇందులో భాగంగానే నూతనంగా చేసిన రాష్ట్ర కార్పొరేట్ స్థాయి పదవులలో బాపట్ల జిల్లాలోని పర్చూరు నియోజకవర్గంలో పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా పనిచేస్తూ ప్రజల సమస్యపై గళం విప్పుతూ సమస్యలతో పరిష్కారం దిశగా అడుగులు వేసేందుకు కృషిచేసిన వారికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి సిఫార్సు మేరకు నియోజవర్గంలో ఇద్దరు కి మండల అధ్యక్షులు రాష్ట్రస్థాయి పదవులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో పర్చూరు మండల అధ్యక్షులు కు షేక్ శంషుద్దీన్ కు ఏపీ స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించింది. ఇందులో భాగంగా సంసిద్ధులకు పర్చూరు మండలంలో ఉన్న పలున్న మండల నాయకులు మైనార్టీ సోదరులు పర్చూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు అభినందనలు కార్యక్రమంలో ఏర్పాటు చేసి వారికి సత్కరించి ఆయనకి అభినందనలు తెలియజేశారు. తదుపరి షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలోనే ప్రజల హృదయాలు గెలుచుకొని వరుస విజయాలతో ముందుకు వెళుతూ సమస్య ప్రజల సమస్య తన సమస్యగా అడుగులు వేస్తూ ప్రజలకు ఏం కావాలనే తెలుసుకొని పనిచేసే సత్త కలిగిన నాయకుడు ఏలూరు సాంబశివరావు అని ఆయన కొని ఆడారు. నాకు ఈ పదవి రావడం చాలా సంతోషదాయకం ఉందన్నారు. ఈ పదవి బాధ్యతలు చేపట్టినా తర్వాత బాధ్యత గా తన పదవికి ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఆయన పని చేస్తానని అన్నారు. అదేవిధంగా నాపై నమ్మకం ఉంచి పదవి ఇప్పించేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాసీం ,షేక్ ఆజాద్ ,షేక్ జిలాని ,షేక్ అబుబకార్, పర్చూరు మండల పార్టీ సెక్రెటరీ సురేష్ ప్రసాద్ ,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోడూరు శేష బ్రహ్మాచారి, షేక్ రసూల్ షేక్ హుస్సేన్, సమీర్ ,సైదా, రియాజ్, భాషా జానీ ,ఖాజావలి, సుభాని భాషా ,బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే బడంగ్పేట్ నీటి సమస్యను పరిష్కరించాలి



- ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టిన బడంగ్పేట్ అధికారులు
- బీజేపీ తీవ్ర ఆగ్రహం

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 08 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ఉన్న అండర్గ్రౌండ్ వాటర్ ట్యాంక్ రంధ్రం గ్రామ ప్రజల ప్రాణాలను ముప్పులోకి నెట్టింది. పాఠశాల విద్యార్థులు అన్నం తిన్న తర్వాత అదే రంధ్రం నుండి వచ్చిన నీళ్లతో చేతులు, ఎంగిలి ప్లేట్లు కడుగుతున్నారు. ఇదే ట్యాంక్ నీటిని గ్రామ ప్రజలకు తాగునీటిగా సరఫరా చేస్తున్నారు. దీంతో మొత్తం బడంగ్పేట్ ప్రజలకు వ్యాధులు వ్యాపించే తీవ్ర ప్రమాదం తలెత్తుతోంది. ఈ భయంకరమైన పరిస్థితిని ఎంఈఓ, మున్సిపల్ కమిషనర్, డి.ఈ, శానిటేషన్ అధికారులకు పలుమార్లు తెలియజేసినా ఎవరూ పట్టించుకోలేదు. మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా సమస్య పెద్ద ఎత్తున బయటపడినా, అధికారులు కళ్లుమూసుకుని కూర్చున్నారు. ప్రజల ఆరోగ్యంపై ఇంతటి నిర్లక్ష్యం చూపడం, బాధ్యతారాహిత్యం ప్రదర్శించడం గౌరవనీయమైన పదవుల్లో కూర్చున్న అధికారులపై మచ్చతెచ్చే వ్యవహారం. ఈ కార్యక్రమం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. తాత్కాలికంగా బీజేపీ నాయకులు స్వయంగా జాలితో ఆ రంధ్రాన్ని కప్పి మూసివేశారు. ఈ సందర్భంలో రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి మాట్లాడుతూ "ప్రజల ఆరోగ్యంపై ఇలా నిర్లక్ష్యం ప్రదర్శించడం అసహ్యం. అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే బీజేపీ ఊరుకోదు. సమస్య పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి, పాఠశాల ముందు భారీ స్థాయిలో ధర్నా చేస్తాం" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ స్పష్టంగా హెచ్చరిస్తోంది

**తక్షణమే బడంగ్పేట్ నీటి సమస్యను పరిష్కరించాలి**

కలుషిత నీటి సరఫరాను ఆపి, ట్యాంక్ రంధ్రాన్ని శాశ్వతంగా మూసివేయాలి ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చూపిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి లేకపోతే ప్రజల ప్రాణాలను రక్షించడానికి అవసరమైతే ఉద్యమాన్ని మరింత ముమ్మరం చేస్తామని బీజేపీ హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి మాజీ కార్పొరేటర్ గౌరా రమాదేవి శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ కుంటి భాస్కర్ సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు కార్పొరేషన్ ఉపాధ్యక్షులు అగ్రిసెట్టి సైదులు ప్రవీణ్ గౌడ్ బంగారు సాహిల్ ముదిగొండ అశ్విన్ బంటి తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 11న డిప్యూటీ సీఎం పవన్ రాక






- సూర్యలంక తీరం వద్ద మడ మొక్కలను నాటే కార్యక్రమం
- డిప్యూటీ సీఎం పర్యటన విజయవంతంగా నిర్వహించాలి
- జిల్లా అధికారులకు సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ , ఎస్పి వెల్లడి

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీశాఖ మంత్రి కె పవన్ కళ్యాణ్ ఈనెల 11వ తేదీన బాపట్ల జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై అన్నిశాఖల జిల్లా అధికారులతో సోమవారం ఆయన సమావేశం అయ్యారు. మడ అడవుల అభివృద్ధిలో భాగంగా సూర్యలంక బీచ్ వద్ద మడ మొక్కలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నాటుతారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ పర్యటన ఖరారు కావడంతో అధికారులంతా అప్రమత్తం కావాలన్నారు. మంత్రి పర్యటన సజావుగా సాగడానికి సమగ్ర ప్రణాళికతో అధికారులు ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు. ఉపముఖ్యమంత్రి తెలుగు సినిమా రంగంలో ప్రముఖ కథానాయకుడు కావడంతో ప్రజల అత్యధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. భద్రత ఏర్పాట్లు చూసుకోవాలని ఎస్పీకి సూచించారు. అల్లర్లు జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం ఏర్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సముద్ర తీరం వెంట చెత్త, సీసా పెంకులు లేకుండా శుభ్రం చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద ప్రోటోకాల్ పక్కాగా అమలు చేయాలన్నారు. స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ శాఖ, డ్వామాశాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షిప్త నివేదిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవోలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లు కనకత్తమ్మ కు నివాళులు

**అల్లు అర్జున్ ను పరామర్శించిన గడ్డం రవికుమార్**



**నేటి సాక్షి ఉప్పల్, సెప్టెంబర్ 8 :**జూబ్లీహిల్స్ జెఆర్ సి లో జరిగిన ప్రముఖ సినీ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి, దివంగత మహానటుడు పద్మశ్రీ అల్లు రామలింగయ్య సతీమణి అల్లు కనకరత్నమ్మ దశదినకర్మలో పాల్గొని, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, అల్లు అరవింద్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను తెలంగాణ రాష్ట్ర యువ కాపు నాడు అధ్యక్షుడు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం రవి కుమార్ పాల్గొని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ను పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం రవికుమార్ మాట్లాడుతూ అల్లు కనకరత్నమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె కుటుంబానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మడాపురం రాజు గౌడ్ అల్లు అర్జున్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని అల్లు కనక రత్నమ్మకు ఘనంగా నివాళులర్పించారు

# చరిత్రలో నిలిచేలా సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ

**రాప్తాడు నియోజకవర్గాన్ని విస్తృత పర్యటనలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి (పర్చూరు) :** అనంతపురంలో ఈనెల 10న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో జరగబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను చరిత్రలో నిలిచేలా విజయవంతం చేయాలనిరాప్తాడు నియోజకవర్గ కోఆర్డినేటర్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. సోమవారం రాప్తాడు నియోజకవర్గంలో చెన్నేకొత్తపల్లి మండలం, రామగిరి మండలం, కనగానపల్లి మండలం, అనంతపురం రూరల్ లో ఎమ్మెల్యే ఏలూరి విస్తృతంగా పర్యటించారు. ఆయా మండలాల పరిధిలో తెలుగుదేశం పార్టీ మండల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో చంద్రబాబు పాలనను కోరుకుని ఎన్నో అరాచకాలు, విధ్వంసం, దౌర్జన్యాలను ఎదిరించి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించారన్నారు. రాష్ట్రంలో ఎన్నో సవాళ్లు,ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు అమలు చేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అగ్రభాగాన నడిపిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఏడాదిన్నర కాలంలోనే అమలు చేశారని వివరించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పథకాలను ఆ యొక్క విజయాలను ప్రజలకు వివరించేందుకు అనంతపురం వేదికగా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవం,మేధస్సుతో నవ్యాంధ్రను అభివృద్ధి దిశగా పరుగులు తీయిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ఆయా వర్గాలకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ విజయ డంకా సభ విజయవంతానికి టీడీపీ, జనసేన, బీజేపీ నేతలందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, ప్రతి గ్రామం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలి రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# అక్షరమే అభివృద్ధి

**అజ్ఞానాన్ని తొలగించేది విద్య**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** అన్నదానం ఆకలి తీరిస్తే, అక్షర జ్ఞానం అజ్ఞానాన్ని తొలగిస్తుంది. ప్రపంచాన్ని మార్చగలిగిన శక్తివంతమైన సాధనం విద్య అని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం స్థానిక లంకాలవ దగ్గర ఉన్న పేద గిరిజన విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్, పుస్తకాలు, పెన్సు, పెన్సిల్స్ మొదలగునవి అందించారు. ప్రతినెల పదిమందికి చేయూతనిద్దాం బి చైతన్య పరుద్దాం లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి ఆకలి తీర్చేది అసలైన విద్య అని అన్నారు. అలాంటి విద్యను విద్యార్థులు దూరం చేసుకోవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మోడల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి .శ్రీనివాసరావు, రాష్ట్ర గిరిజన సమైక్య ప్రతినిధి ఏకశిరీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.